ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY

5

విశాఖపట్నం

జిల్లా వార్తలు

శుక్రవారం 11 జూలై 2025





ఆలయ ప్రదక్షిణ చేస్తున్న భక్తులు



సింహాచలం- గోపాలపట్నం మార్గంలో భక్తులు

- హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి, కాకినాడల నుంచి వచ్చిన వేలాది మంది
- కిక్కిరిసిన రహదారులు
- తిరుగు ప్రయాణం ఏర్పాట్లలో అధికారుల వైఫల్యం
- వేపగుంట, గోపాలపట్నం, హనుమంతవాక జంక్షన్లలో నిలిచిపోయిన వందలాది వాహనాలు

సింహాచలం జనసంద్రం

గిరి ప్రదక్షిణకు అంచనాలకు మించి రాక

విశాఖపట్నం/సింహాచలం, జూలై 10 (ఆంధ్రజ్యోతి):

సింహ'గిరి ప్రదక్షిణ'కు ఈ ఏడాది అంచనాలకు మించి భక్తులు విచ్చేశారు. భూ ప్రదక్షిణతో సమానమని, కొండ చుట్టూ 32 కి.మీ. కాలినడకన తిరిగితే పుణ్యఫలం లభిస్తుందని విస్తృతంగా ప్రచారం కావడంతో ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో వచ్చారు. బెంగళూరు, హైదరాబాద్, తిరుపతి వంటి నగరాల నుంచి మహిళలు పిల్లలను తోడుగా తెచ్చుకొని ప్రదక్షిణ చేశారు. బుధవారం ఉదయం ప్రారంభమైన గిరి ప్రదక్షిణ గురువారం ఉదయం 10 గంటల వరకూ కొనసాగింది.

ఈ ఏడాది భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో నిర్దేశించిన మార్గాలు కిక్కిరిసి పోయాయి. చాలామంది అడవివరం నుంచి కృష్ణాపురం, హనుమంతవాక, అప్పుఘర్, ఎం.వి.పి.కాలనీ మీదుగా వెంకోజీపాలెం చేరుకొని...అక్కడి నుంచి హెచ్‌బీ కాలనీ వైపు వెళ్లకుండా నేరుగా జాతీయ రహదారిపైనే నడక కొనసాగించారు. వారు అలా ఇసుకతోట, మద్దిలపాలెం ... మిగతా 6వ పేజీలో



వేపగుంట వద్ద భారీగా ట్రాఫిక్ జామ్

పండుగలా పీటీఎం

జిల్లాలోని 1,371 పాఠశాలల్లో పేరెంట్, టీచర్ మీటింగ్స్ నిర్వహణ

- పాఠశాలల పనితీరు, ప్రగతిపై హెచ్ఎంల ప్రసంగాలు
- ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు
- పిల్లలతో కలిసి భోజనం
- ఈ పర్యాయం ప్రైవేటు పాఠశాలల్లో కూడా సమావేశాలు



రైల్వే న్యూకాలనీలోని పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీ ఎం.శ్రీభరత్

విశాఖపట్నం, జూలై 10 (ఆంధ్రజ్యోతి):

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం పేరెంట్, టీచర్ సమావేశాలు పండుగ వాతావరణంలో జరిగాయి. తల్లిదండ్రులు రాకతో పాఠశాలలు కోలాహలంగా మారాయి. జిల్లాలోని 11 మండలాల పరిధిలో 1,388 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉండగా, 1,371 పాఠశాలల్లో పేరెంట్, టీచర్ సమావేశాలు నిర్వహించారు. విద్యార్థుల సమక్షంలో తల్లిదండ్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని పిల్లల చదువుల గురించి చర్చించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో పాఠశాలల నిర్వహణ, పనితీరు, ప్రగతిపై ప్రధానోపాధ్యాయులు నివేదికలు సమర్పించారు. వారితోపాటు పాఠశాల కమిటీ ప్రతినిధులు, కొందరు ఎంపిక చేసిన విద్యార్థులు, టీచర్లు మాట్లాడారు. అనంతరం గత విద్యా సంవత్సరంలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు. అలాగే పలు పాఠశాలల్లో తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

కాగా పేరెంట్, టీచర్ సమావేశాలకు ఆయా నియోజకవర్గాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులకు ఆహ్వానించారు. ఎంపీ ఎం.శ్రీభరత్ మధురవాడ సునీల్‌శర్మ కాలనీలోని జడ్పీ ఉన్నత పాఠశాల, రైల్వేన్యూకాలనీలోని కేఎస్ఎం బాలికల పాఠశాల, ఎన్జీవో కాలనీలోని మునిసిపల్ ఉన్నత పాఠశాలల్లో సమావేశాలకు హాజరయ్యారు. విద్యార్థులతో ముచ్చటించి ఆయా తరగతులకు సంబంధించి అంశాలను అడిగి తెలుసుకున్నారు. కేఎస్ఎం పాఠశాలలో విద్యార్థినులతో కలిసి ఎంపీ భోజనం చేశారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్, విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబులు తోటగరువులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ... మిగతా 6వ పేజీలో



కణితి హైస్కూల్‌లో మ్యూజికల్ చైర్స్ ఆటలో పాల్గొన్న విద్యార్థుల తల్లులు

ప్రైవేటుకు ఫైర్ వింగ్!

స్టీల్ ప్లాంటులో మరో విభాగం కాంట్రాక్టుకు...

- తొలుత సీఐఎస్ఎఫ్ తొలగింపు
- ఆపై ఏపీఎస్ఎఫ్ కోసం యత్నించి విఫలం
- సొంత సిబ్బందికే శిక్షణ ఇవ్వాలని మరో ప్రయత్నం
- ఎక్కడా స్పందన లేకపోవడంతో ఇక తప్పదని నోటిఫికేషన్
- రెండేళ్లకు రూ.18.24 కోట్లకు ఇస్తామని ప్రకటన

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

స్టీల్ ప్లాంటు యాజమాన్యం మరో విభాగాన్ని ప్రైవేటుకు ఇవ్వడానికి రెండు రోజుల క్రితం ప్రకటన జారీచేసింది. ప్లాంటులో ఎటువంటి ప్రమాదం జరిగినా తక్షణం స్పందించి సహాయ సహకారాలు అందించే అగ్నిమాపక విభాగాన్నే ఈసారి కాంట్రాక్టుకు ఇవ్వనున్నట్టు ప్రకటించింది. రెండేళ్లకు రూ.18.24 కోట్లు ఇస్తామని, ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేయాలని కోరింది.



వాస్తవానికి సిబ్బంది కుదింపులో భాగంగానే ఈ విభాగం ప్రైవేటీకరణకు యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. గత ఏడాది డిసెంబరులోనే ఎవరైనా ప్రైవేటు పార్టీ ముందుకువస్తే ఇచ్చేస్తామని ప్రకటించింది. కానీ ఎవరూ ఆసక్తి చూపలేదు. ప్లాంటులో మూడు ఫైర్ స్టేషన్లు, 13 ఫైర్ ఇంజన్లు (అగ్నిమాపక వాహనాలు), 282 మంది శాశ్వత సిబ్బంది ఉండేవారు. ప్లాంటులోని వివిధ విభాగాల్లో 2,744 ఫైర్ హైడ్రెంట్లు, 1,071 ఎక్స్‌టర్నల్ ఫైర్ హైడ్రెంట్లు, 86 మానిటరింగ్ కేంద్రాలు, 28 ఫైర్ ఫైటింగ్ పంప్‌హౌస్‌లు, వివిధ ప్రాంతాల్లో 14 వేల ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు ఉన్నాయి. రసాయన ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని అదుపులోకి తేవడానికి కార్బన్ డయాక్సైడ్, ఫోమ్‌తో కూడిన ప్రత్యేక వాహనాలు ఉన్నాయి. వీటిని గత నాలుగు దశాబ్దాలుగా శిక్షణ పొందిన సిబ్బంది నిర్వహిస్తూ వస్తున్నారు. ఉత్పత్తి జరిగే ప్లాంటును మాత్రమే కాకుండా ఉద్యోగులు నివసించే టౌన్‌షిప్, హిల్ టాప్ గెస్ట్‌హౌస్, ఆస్పత్రి, స్కూళ్లు, పోస్టాఫీసులు, ఇతర భవనాలకు కూడా వీరు రక్షణ కల్పించాల్సి ఉంది. ఈ విభాగంలో అంతా సీఐఎస్ఎఫ్ సిబ్బందే ఉండేవారు. అయితే స్టీల్ ప్లాంటు యాజమాన్యం మొత్తం సీఐఎస్ఎఫ్‌నే తొలగించారు. దాంతో ఈ విభాగాన్ని ప్రైవేటుకు అప్పగించక తప్పలేదు.

ఫైర్ సర్వీస్ సెక్షన్‌కు స్పందన శూన్యం

రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఏపీ స్పెషల్ ఫోర్స్ నుంచి ఎవరైనా డిప్యుటేషన్‌పై వస్తే వారిని తీసుకుంటామని, ఫైర్ విభాగాన్ని వారికే అప్పగిస్తామని స్టీల్ ప్లాంటు యాజమాన్యం ప్రకటించింది. సంప్రతింపులు జరిపింది. అయితే అటు నుంచి ఎటువంటి స్పందన కనిపించలేదు. దాంతో ప్లాంటులోని అన్ని విభాగాలకు సర్క్యులర్ పంపింది. కొత్తగా 'ఫైర్ సర్వీస్ సెక్షన్' ప్రారంభిస్తున్నామని, అందులో పనిచేయడానికి ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ సిబ్బంది ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చునని జూన్‌లో ప్రకటించింది. అందులో హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్‌గా ఒకరు, ఆఫీసర్లు 3 ... మిగతా 6వ పేజీలో

అక్రమాలకు ప్లానింగ్!

లోపించిన స్కానింగ్

- వివాదాస్పద నిర్ణయాలకు కేంద్రంగా జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగం
- ఇష్టారాజ్యంగా సర్టిఫికెట్లు జారీచేస్తున్న టౌన్ సర్వేయర్లు
- చేజారిపోతున్న జీవీఎంసీ ఆస్తులు
- గ్రేటర్ ఆస్తులపై లోపించిన పర్యవేక్షణ
- ఎస్టేట్ విభాగంపై పర్యవేక్షణ కరువు
- బాధ్యులపై చర్యలకు ఉన్నతాధికారులు మీనమేషాలు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

జీవీఎంసీలో అత్యంత కీలకమైన 'టౌన్‌ప్లానింగ్' వివాదాలకు కేంద్రంగా మారుతోంది. ఆ విభాగంలో పనిచేస్తున్న కొందరు అధికారులు ... ప్రజా ప్రతినిధుల అడుగులకు మడుగులొత్తుతూ వారి ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నారు. అవసరం లేని రోడ్లను విస్తరించాలంటూ ఆగమేఘాల మీద రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ (ఆర్‌డీపీ) తయారుచేస్తున్నారు. ఈ క్రమంలో ప్రైవేటు స్థలాలతోపాటు వివాదాల్లో ఉన్న స్థలాలకు సైతం టీడీఆర్‌లు జారీచేసేందుకు సహకరిస్తున్నారు. జీవీఎంసీ ఆస్తులను ప్రైవేటు ఆస్తులుగా నిర్ధారిస్తూ సర్వేయర్లు నిర్భయంగా సర్టిఫికెట్లు జారీచేసేస్తున్నారు.



జీవీఎంసీ ఆస్తులను పరిరక్షించేందుకు వీలుగా ఎస్టేట్ విభాగం ఉంటుంది. కమిషనర్, చీఫ్ సిటీ ప్లానర్ పర్యవేక్షణలో తహశీల్దార్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఆ విభాగం పనిచేయాల్సి ఉంటుంది. జీవీఎంసీ ఆస్తులపై ఏదైనా వివాదం తలెత్తినా, ఎవరైనా ఆక్రమించేందుకు యత్నించినాసరే ముందుగా సర్వేయర్లు గుర్తించి ప్రాథమికసమాచారం సేకరించి ఎస్టేట్ అధికారి ద్వారా చీఫ్ సిటీ ప్లానర్, జీవీఎంసీ కమిషనర్‌కు చేరవేయాలి. అలాగే ఏదైనా భవన నిర్మాణాలకు సంబంధించి ప్లాన్‌కు దరఖాస్తులు వచ్చినప్పుడు ఆ స్థలానికి సమీపంలో ప్రభుత్వ ఆస్తులు, గెడ్డలు, కొండపోరంబోకు వంటి భూములు ఏవైనా ఉంటే...ఆయా జోన్‌ల సర్వేయర్లు క్షేత్ర స్థాయిలో పరిశీలించి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన తర్వాతే ప్లాన్ జారీపై అధికారులు చర్యలు తీసుకుంటారు. అంతటి కీలకమైన ఎస్టేట్ విభాగంలో ప్రస్తుతం ఏడుగురు టౌన్ సర్వేయర్లు పనిచేస్తున్నారు. వీరంతా ల్యాండ్ అండ్ సర్వే డిపార్ట్‌మెంట్ నుంచి డిప్యూటేషన్‌పై జీవీఎంసీకి వచ్చారు. అయితే సర్వేయర్లలో కొందరు జీవీఎంసీ ప్రయోజనాలను విస్మరించి తమకు లబ్ధి చేకూర్చే వారికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ సర్టిఫికెట్లు జారీచేసేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొన్నాళ్ల కిందట జోన్-2 (మధురవాడ) పరిధిలో సాయిప్రియాలేఅవుట్ సమీపంలో అపార్టుమెంట్ ... మిగతా 6వ పేజీలో

వైసీపీలో కలకలం

చైర్‌పర్సన్, జడ్పీటీసీ సభ్యుల మధ్య విభేదాలపై అధిష్ఠానం ఆరా

- సభ్యులకు నేతల ఫోన్లు
- నేడు బొత్స సమక్షంలో పంచాయితీ
- అందరూ హాజరుకావలసిందిగా ఆదేశాలు

విశాఖపట్నం, జూలై 10 (ఆంధ్రజ్యోతి):

జిల్లా పరిషత్ వ్యవహారం వైసీపీలో కలకలం రేపింది. చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్రపై అసంతృప్తితో ఉన్న 22 మంది సభ్యులు బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలో జడ్పీ చైర్‌పర్సన్, సభ్యుల మధ్య రాజీ కుదర్చాలన్న అధిష్ఠానం ఆదేశాలతో సీనియర్ నేత బొత్స సత్యనారాయణ రంగంలోకి దిగారు. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు బీచ్ రోడ్డులోని ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి కురసాల కన్నబాబు, ఉమ్మడి జిల్లాలోని ఒక ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు హాజరవుతున్నారు. ఈ సమావేశానికి విధిగా రావాలని జడ్పీటీసీ సభ్యులందరికీ గురువారం సమాచారం అందించారు.



చైర్‌పర్సన్ సుభద్ర

ఇదిలావుండగా బుధవారం జడ్పీ సర్వసభ్య సమావేశానికి మెజారిటీ సభ్యులు రాకపోవడం, రెండు రోజుల క్రితం అనకాపల్లిలో రహస్య సమావేశం ... మిగతా 6వ పేజీలో

ఘనంగా గురుపౌర్ణమి



ఈస్ట్‌పాయింట్ కాలనీలో గల షిర్డీ సాయిబాబా ఆలయంలో అలంకరణ

నగరంలోని పలు ఆలయాల్లో గురువారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈస్ట్‌పాయింట్ కాలనీలో గల షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల స్వీట్లు, పండ్లతో అలంకరించారు. సాయినాథుని దర్శనానికి తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నదానం చేశారు. సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్‌లో గల షిర్డీ సాయిబాబా, ప్రసన్న వెంకటేశ్వరస్వామి, అయ్యప్ప స్వామి ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలను దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.

-పెదవాల్తేరు, సీతమ్మధార/ఆంధ్రజ్యోతి

విశాఖ రైల్వే స్టేషన్‌లో స్లీపింగ్ పాడ్స్

- ప్రయాణికుల కోసం ఏర్పాటు
- మూడు గంటలకు రూ.200
- 3 గంటలు దాటితే రూ.400 రోజంతా ఉండొచ్చు
- మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాట్లు
- ట్రాన్సిట్ ప్రయాణాలు చేసేవారికి వెసులుబాటు



స్లీపింగ్ పాడ్‌లో ఏర్పాటుచేసిన పడకలు

రైల్వే అధికారులు ప్రయాణికుల కోసం కొత్తగా 'స్లీపింగ్ పాడ్స్'ను అందుబాటులోకి తీసుకువచ్చారు. దీనిని 'క్యాప్సూల్ హోటల్' గాను వ్యవహరిస్తున్నారు. ఇది రైల్వే స్టేషన్‌లో ఒకటో నంబరు ప్లాట్ ఫారంపై మూడో నంబరు గేటును ఆనుకొని మొదటి అంతస్థులో ఉంది. ... మెయిన్‌లో



గొల్లలపాలెం కేజీబీవీలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సమగ్ర శిక్ష ఏపీసీ చంద్రశేఖర్‌రావు



ఆనందపురం పాఠశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



పద్మనాభంలోని బీఆర్ తాళ్లవలసలో తల్లి పాదాలకు పూజ చేస్తున్న విద్యార్థి

గురువుల చేతిలోనే విద్యార్థుల భవిత

- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు
- పాఠశాలల్లో ఘనంగా మెగా పేరెంట్ - టీచర్ మీట్

ఆనందపురం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల భవిష్యత్తు గురువుల చేతిలోనే ఉందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆనందపురం జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో జరిగిన మెగా పేరెంట్ - టీచర్ మీట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో ఉన్న మంచి ఆలోచనలను ఆచరణలోకి తీసుకువచ్చేలా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు.ప్రతి క్లాస్ టీచర్ పిల్లల లక్ష్యాలను, ఆలోచనలు తెలుసుకోవాలని సూచించారు. హైస్కూల్ ప్రహరీ నిర్మాణానికి, అసంపూర్తిగా ఉన్న తరగతి గదుల నిర్మాణానికి హామీ ఇచ్చారు. తండ్రిని కోల్పోయిన ఇద్దరు విద్యార్థుల చదువు ఆగిపోకుండా శిరీష అనే పూర్వ విద్యార్థి పంపిన రూ. 25 వేల చెక్కును ఎమ్మెల్యే ఆయా కుటుంబాలకు అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో ప్రేమకుమార్, సమగ్ర శిక్ష ఏపీడీ చంద్రశేఖర్, హెచ్ఎం కామేశ్వరరావు, ఎంపీడీవో జానకి, తహశీల్దార్ శ్రీనుబాబు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి సందీప్, సర్పంచ్ లక్ష్మి, నాయకులు నాయుడు, కాకర్లపూడి శ్రీకాంత్‌రాజు,సత్యన్నారాయణ, శాఖరి శ్రీనివాస్, అప్పలరాజు, మహేశ్ పాల్గొన్నారు.

సీఎం అవుతా.. చంద్రబాబులా మంచి పనులు చేస్తా



ఎమ్మెల్యే వస్తేనే వెనుక ఇంతమంది వస్తున్నారు.. సీఎం అయితే ఇంకా ఎక్కువ మంది వస్తారు, నేను కూడా ముఖ్యమంత్రి అయ్యి, చంద్రబాబులా మంచి పనులు చేస్తా.. అని ఆనందపురం హైస్కూల్లో గోపి అనే విద్యార్థి మాట్లాడిన తీరు సభికులను ఆకట్టుకుంది. తొలుత ఎమ్మెల్యే గంటా భవిష్యత్తులో ఏమి కావాలనుకుంటున్నారని విద్యార్థులను అడగ్గా విద్యార్థి గోపి సీఎం అవుతా అని చెప్పాడు. సీఎంగా చంద్రబాబు రాష్ట్రానికి ఎంతో చేస్తున్నారని, తాను కూడా ఆయనలానే ప్రజలకు మంచి చేస్తానని చెప్పాడు. విద్యార్థి సమాధానంతో ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు

విద్యా రంగానికి ప్రాధాన్యం

భీమునిపట్నం : ప్రభుత్వం విద్యా రంగం అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తుందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన మెగా పేరెంట్, టీచర్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్ణయించుకుని, సాధనకు శ్రమించాలన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత విలువలతో కూడిన విద్య లభిస్తుందని చెప్పారు. ప్రకాశం జిల్లాలో చిన్న గ్రామం కామేపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివిన తాను ఎంపీగా, ఎమ్మెల్యేగా ఆరుసార్లు చట్టసభలకు ఎంపికయ్యానని గర్వంగా చెప్పారు. అనంతరం కళాశాలలో చదివి వెల్లూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సీటు పొందిన విద్యార్థులు త్రిలోక్, రాకేష్‌ను ఆయన అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ రామ్‌ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెండు, మూడు వార్డుల కార్పొరేటర్లు గాడు చిన్నికుమారిలక్ష్మి, గంటా అప్పలకొండ, జడ్పీ అయ్యప్పనాయుడు, తహసీల్దార్ రామారావు, ఎంఈవో శివరాణి, సీఐ తిరుమలరావు, కూటమి నాయకులు సందీప్, గంటా నూకరాజు, గొలగాని నరేంద్రకుమార్, గాడు అప్పలనాయుడు, మైలపల్లి షణ్ముఖరావు పాల్గొన్నారు. గొల్లలపాలెం కేజీబీవీలో జరిగిన కార్యక్రమానికి సమగ్ర శిక్ష ఏపీసీ జె. చంద్రశేఖర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లుల పాదాలను కడిగి, పుష్పార్చన చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపాల్ గంగా భవాని, పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ చందవరపు కుమార్, వైస్ ఛైర్మన్ రమణమ్మ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, మాజీ ఎంపీపీ యరబాల కృష్ణవేణి, ఎంఈవో శివరాణి, జీడీడీఓ శ్రీదేవి పాల్గొన్నారు. పండిట్ నెహ్రూ జీవీఎంసీ హైస్కూల్‌లో హెచ్ఎం టి. శ్రీదేవి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. తల్లిదండ్రులకు పలు ఆటల పోటీలు నిర్వహించారు. కార్పొరేటర్ గంటా అప్పలకొండ విజేతలకు బహుమతులు ఇచ్చారు.

ఐదో వార్డు పరిధిలో...

కొమ్మాది : ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం వల్ల విద్యార్థుల చదువు, ఇతర అంశాలు గురించి తెలుసుకోవడానికి వీలుంటుందని 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత అన్నారు. వార్డులోని పరదేశిపాలెం, బోరవానిపాలెం, మారికవలస, రాజీవ్ గృహకల్ప, వికలాంగుల కాలనీ, శివశక్తినగర్, బొట్టవానిపాలెం, నగ రంపాలెం, సాయిరాం కాలనీ ప్రాంతాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో జనసేన వార్డు నాయకుడు దేవర శివ, కొండపు రాజు, ముచ్చి రామునాయడు, బోర అప్పలరెడ్డి, మన్యాల సురేశ్, తదితరులు పాల్గొన్నారు. చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల హెచ్ఎం ములుగు వెంకట్రావు, విద్యా కమిటీ ఛైర్మన్ అచ్చుతరావు, పాల్గొన్నారు.

ఒకటి, రెండు వార్డుల్లో..

తగరపువలస : చిట్టివలస బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శివజ్యోతి ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు వచ్చిన బాలికల్ని సత్కరించారు. బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఆదినారాయణ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు పలు పోటీలు నిర్వహించారు. సంతపేట జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో పలు రాజకీయ పార్టీల నాయకులు సమావేశానికి హాజరయ్యారు. రాయిపాలెం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో కార్పొరేటర్ చిన్నికుమారి లక్ష్మి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

భీమిలి రూరల్ మండలంలో..

భీమునిపట్నం (రూరల్) : మండలంలోని అన్ని పాఠశాలల్లోనూ మెగా పేరెంట్ - టీచర్ సమావేశాలు జరిగాయి. తాటితూరులో ఇన్‌చార్జి హెచ్ఎం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు హాజరయ్యారు. లక్ష్మీపురం, మజ్జివలస, మజ్జిపేట, అమనాం, తాళ్లవలస ఉన్నత పాఠశాలల్లో తల్లిదండ్రులు సమక్షంలో విద్యార్థుల ప్రగతి నివేదికలను ఉపాధ్యాయులు అందించారు. అనంతరం విద్యార్థులకు, తల్లిదండ్రులకు పోటీలు నిర్వహించి, బహుమతులు అందించారు.

ఎండాడ ప్రభుత్వ పాఠశాలలో..

ఎండాడ : జీవీఎంసీ 8వ వార్డులోని ఎండాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్, టీచర్ సమావేశం నిర్వహించారు. నాయకులు విద్యార్థులను బాగా చదువుకోవాలని సూచించారు.

98వ వార్డులో..

సింహాచలం : జీవీఎంసీ 98వ వార్డులోని పలు పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీట్ నిర్వహించారు. గురుకుల పాఠశాలలో కార్పొరేటర్ నరసింహం మహాత్మా జ్యోతిబాల పూలే విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులతో కలిసి టగ్ ఆఫ్ వార్ ఆడి సమావేశానికి శ్రీకారం చుట్టారు. సింహాచలం మెయిన్ రోడ్డులో ఉన్న ఎంపీపీ స్కూల్, విజినిగిరిపాలెంలోని ఎంపీపీ స్కూల్లోనూ మెగా పేరెంట్ టీచర్ మీట్ ఏర్పాటు చేశారు.

పద్మనాభం : మండలంలోని అన్ని పాఠశాలల్లోనూ పేరెంట్ టీచర్ సమావేశాలు జరిగాయి. పద్మనాభం కేజీబీవీలో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన వారిని సత్కరించారు. బీఆర్ తాళ్లవలసలో విద్యార్థులు తల్లుల పాదాలను కడిగారు.

సింహాచలం జనసంద్రం

... 5వ పేజీ తరువాయి

అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం, బిర్లా జంక్షన్, ఎన్ఏడీ మీదుగా గోపాలపట్నం నుంచి పెట్రోల్ బంక్‌కు చేరుకొని శ్రీనివాస నగర్, ప్రహ్లాదపురం మీదుగా సింహాచలం చేరుకున్నారు. ఇటు నుంచి వెళ్లేవారు, అటు నుంచి వచ్చేవారితో గోశాల జంక్షన్ గురువారం ఉదయం కిక్కిరిసిపోయింది. అధికారులు భక్తుల సంఖ్యకు తగినట్టు వసతి ఏర్పాట్లు అంటే తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి శిబిరాలు ఏర్పాటుచేశారు గానీ వచ్చిన వారిని ఏ మార్గాల ద్వారా బయటకు పంపించాలో ప్రణాళిక రూపొందించుకోలేదు. భక్తుల నడకకు ఇబ్బంది లేకుండా వాహనాల ట్రాఫిక్‌ను మళ్లించారు గానీ లక్షలాదిగా వచ్చిన భక్తులను ఎటు నుంచి అనుమతించి, ఎటు వైపు పంపాలనే దానిపై యోచన చేయలేదు. భక్తులు గిరి ప్రదక్షిణ చేసిన తరువాత బస్సుల్లో తిరిగి వెళ్లాల్సి ఉంది. గోశాల వద్ద బస్సులను పెట్టారు. అక్కడికి చేరుకోవడానికి వీలు కాలేదు. ట్రాఫిక్ జామ్ అయిపోయింది. బస్సులు కదలలేదు. ఉన్నవి బయటకు వెళ్లలేదు. బయట ఉన్నవి లోపలకు రాలేదు. ఇలా గురువారం ఉదయం కొన్ని గంటలు నడిచింది. కొందరు గోశాల జంక్షన్ నుంచి వేపగుంట వైపు రావడంతో వేపగుంట మార్గం కూడా ఉదయం 7 నుంచి 9 గంటల వరకు జామ్ అయింది. ఈ రకమైన సమస్యలు వస్తాయని అసలు పోలీసులు ఊహించలేదు. అదేవిధంగా బుధవారం రాత్రి భక్తులు హనుమంతవాక మలుపులో రోడ్డును ఇటు నుంచి అటు దాటడం వల్ల ట్రాఫిక్ మద్దిలపాలెం వరకు నిలిచిపోయింది. పోలీసులు అంతా సింహాచలం వైపే ఉండడంతో ఇక్కడ సమస్యను పరిష్కరించేవారు కరవయ్యారు. కొత్తగా వేపగుంట జంక్షన్, గోశాల, తొలిపావంచాల వద్ద కూడా ట్రాఫిక్ ప్లాన్ చేసుకోవలసి ఉందని అధికారులకు అనుభవంలోకి వచ్చింది.

భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రదక్షిణ

వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయం చుట్టూ పలువురు ప్రదక్షిణలు చేశారు. తెల్లవారుజామున ప్రారంభమైన ఆలయ ప్రదక్షిణలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగాయి. సిబ్బంది అంచనా ప్రకారం సుమారు ఐదు వేలకు పైగా భక్తులు ఆలయ ప్రదక్షిణల్లో పాల్గొన్నారు. గిరిప్రదక్షిణ ఉత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాన రాజగోపురం వద్ద థర్మోకోల్ షీట్‌పై పలురకాల పుష్పాలతో తీర్చిదిద్దిన అయోధ్య బాలరాముడి నమూనా భక్తులను ఆకర్షించింది. బాలరాముడి నమూనా వద్ద పలువురు భక్తులు సెల్ఫీలు తీసుకున్నారు. అలాగే భక్తుల రద్దీని ముందుగానే ఊహించిన దేవస్థానం ఈఓ త్రినాథరావు ఆదేశాల మేరకు అంతరాలయ దర్శనాలు పూర్తిగా నిలిపివేశారు. ప్రతి ఒక్కరూ అప్పన్నను ప్రధాన ద్వారం నీలాద్రిగుమ్మం వద్ద నుంచే దర్శించుకున్నారు.

పండుగలా పీటీఎం

... 5వ పేజీ తరువాయి

జరిగిన పేరెంట్, టీచర్ సమావేశానికి హాజరయ్యారు. పశ్చిమ ఎమ్మెల్యే పి. గణబాబు గోపాలపట్నంలోని రెండు ఉన్నత పాఠశాలలకు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆనందపురం ఉన్నత పాఠశాలకు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అక్కిరెడ్డిపాలెం ఉన్నత పాఠశాలకు, ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు సీతమ్మధార, మాధవధార ఉన్నత పాఠశాలలకు వెళ్లి కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. మహారాణిపేట, డాబాగార్డెన్స్, ప్రకాశరావుపేట ఉన్నత పాఠశాలల్లో జరిగిన సమావేశాలకు దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్, పెందుర్తిలో పలు పాఠశాలలకు మేయర్ శ్రీనివాసరావు, చినవాల్తేర్‌లోని కేడీపీఎం ఉన్నత పాఠశాలకు వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, వాడపాలెం, ఎండాడ, పీఎంపాలెం, కొమ్మాది, చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలకు విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకులు బి.విజయభాస్కర్ హాజరయ్యారు. జిల్లాలో పేరెంట్, టీచర్ సమావేశాలు ప్రశాంతంగా, పండుగ వాతావరణంలో జరిగాయని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ తెలిపారు.

ప్రైవేటుకు ఫైర్ వింగ్!

... 5వ పేజీ తరువాయి

సూపర్ వైజర్లు 4, లీడ్ ఫైర్‌మెన్ 11, ఫైర్ మెన్ 44, డ్రైవర్ కమ్ పంప్ ఆపరేటర్ పోస్టులు 11 ఉంటాయని, మొత్తం 74 పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కోరింది. ముందుకు వచ్చేవారికి తామే శిక్షణ ఇస్తామని, అక్కడ పనిచేయాల్సి ఉంటుందని, గతంలో సీనియారిటీ అంతా అలాగే కొనసాగుతుందని హామీ ఇచ్చింది. అయితే ఉద్యోగులు ఎవరూ ముందుకు రాలేదు. ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడంతో ఇప్పుడు అంతా ప్రైవేటు ఏజెన్సీకి ఇస్తామని టెండర్లు ఆహ్వానించింది. రెండేళ్లకు రూ.18.24 కోట్లు ఇస్తామని ఆఫర్ ఇచ్చింది. ప్లాంటులో ఉన్న వాహనాలు, పరికరాలు ఉపయోగించుకొని ఆపరేట్ చేస్తే సరిపోతుందని పేర్కొంది. విశాఖపట్నం స్టీల్ ప్లాంటు వంటి పరిశ్రమల్లో అగ్నిమాపక దళాన్ని నిర్వహించే సమర్థత కలిగిన సంస్థలు ఎక్కడున్నాయనేది అందరినీ ఆలోచింపజేస్తోంది. ఫార్మా సిటీ, హెచ్‌పీసీఎల్, కోరమండల్...ఇలా ఎక్కడ ఏ ప్రమాదం జరిగినా స్టీల్ ప్లాంటు వాహనాలే వెళుతుంటాయి. అలాంటి సంస్థను సమర్థంగా నిర్వహించేవారు లభిస్తారా? అనేది అనుమానం కలిగిస్తోంది.

ఇది దుర్మార్గం..వెనక్కి తీసుకోవాలి.

అయోధ్యారామ్, సీఐటీయూ నాయకులు

యాజమాన్యం ప్లాంటుకు అవసరమైన ముడిపదార్థాలు ఎలా తేవాలి? ఉత్పత్తి ఎలా పెంచాలి? మార్కెటింగ్ ఏ విధంగా బలోపేతం చేయాలనే అంశాలపై దృష్టి పెట్టకుండా ఉద్యోగుల సంఖ్య తగ్గించడంపైనా, ఒక్కొక్క విభాగాన్ని ప్రైవేటీకరణ చేయడంపైనా కసరత్తు చేస్తోంది. ఇది దుర్మార్గమైన చర్య. దీనికోసం విడుదల చేసిన ఆసక్తి వ్యక్తీకరణ ప్రకటన వెంటనే వెనక్కి తీసుకోవాలి.

అక్రమాలకు 'ప్లానింగ్'!

... 5వ పేజీ తరువాయి

నిర్మాణానికి ఒకరు దరఖాస్తు చేసుకోగా, ఆ స్థలంలో కొంతప్రభుత్వ స్థలం ఉన్నప్పటికీ ఆ విషయాన్ని దాచిపెట్టి, ప్రైవేటు స్థలంగా నిర్ధారిస్తూ అప్పటి టౌన్ సర్వేయర్ కుమారస్వామి సర్టిఫికెట్ జారీచేశారు. ఆ తర్వాత విషయం బయట పడడంతో ఆయన్ను సస్పెండ్ చేశారు. కొన్నాళ్ల కిందట శివాజీపాలెంలోని ఒక అపార్టుమెంట్ నిర్మాణంలో గెడ్డ బఫర్‌జోన్‌ను ఆక్రమించినప్పటికీ ఆ అపార్టుమెంట్‌కు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ జారీచేయడానికి సర్వేయర్ రిపోర్టు అవసరమని టౌన్‌ప్లానింగ్ అధికారులు రిమార్కు రాశారు. అప్పటి టౌన్ సర్వేయర్ అపార్టుమెంట్ నిర్మాణం ప్రైవేటు స్థలంలోనే జరిగిందని, ఎలాంటి ఉల్లంఘనలు జరగలేదని పేర్కొంటూ సర్టిఫికెట్ ఇవ్వడంతో అధికారులు ఓసీ జారీచేసేశారు. తాజాగా రాజేంద్రనగర్ పార్కు విషయంలో కూడా దశాబ్దాలుగా వివాదం కొనసాగుతున్నప్పటికీ కొంతభూమి ప్రైవేటు వ్యక్తులకు చెందినదంటూ సర్వేయర్ సర్టిఫికెట్ జారీచేసేశారు. ఆ సర్టిఫికెట్ ఆధారంగా తన స్థలానికి వీఎల్‌టీ (ఖాళీ స్థలం పన్ను) విధించాలని సదరు ప్రైవేటు వ్యక్తి జీవీఎంసీ రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేశారు. జోనల్ కమిషనర్ స్థాయి వరకు వీఎల్‌టీ విధించేందుకు వీలుగా సిఫారసు చేసినా, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) మాత్రం ఆ స్థలంపై దశాబ్దాలుగా వివాదం ఉందని, అందులో ప్రభుత్వ భూమి లేదని నివేదిక తీసుకురావాలంటూ వీఎల్‌టీ దరఖాస్తును తిరస్కరించారు. దాంతో ప్రైవేటు వ్యక్తి వీఎల్‌టీ విధించేలా ఆదేశాలివ్వాలంటూ సర్వేయర్ సర్టిఫికెట్ ఆధారంగా కోర్టుకు వెళ్లారు. అదే సర్వేయర్ సర్టిఫికెట్ ఇవ్వకుండా ఉన్నట్టయితే ఆ స్థలంపై వివాదమే లేకుండా జీవీఎంసీ ఆధీనంలో ఉండేది.

టీడీఆర్‌ల జారీకి అధికారులు ఉత్సాహం

ఎవరైనా టీడీఆర్ కోసం దరఖాస్తు చేసుకుంటేచాలు దాని పూర్వాపరాలు, వాస్తవాలను పూర్తిస్థాయిలో పరిశీలించకుండానే కొందరు టౌన్‌ప్లానింగ్ అధికారులు టీడీఆర్‌లు జారీచేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రేవళ్లపాలెంలో దశాబ్దాల కిందట నిర్మించిన రోడ్డులో తమ కుటుంబ సభ్యులకు చెందిన స్థలం పోయిందని పేర్కొంటూ ఆమధ్య ఒకరు దరఖాస్తు చేసుకుంటే వెనుకాముందు చూడకుండా అధికారులంతా అనుకూలంగా రిపోర్టు పంపించగా, అప్పటి కమిషనర్ సాయికాంత్‌వర్మ రూ.208 కోట్ల విలువైన టీడీఆర్‌ను జారీచేసేశారు. దీనిపై కొందరు కార్పొరేటర్లు ఫిర్యాదు చేయడంతో ఆ టీడీఆర్‌ను అబియన్స్‌లో పెట్టారు. అలాగే సిరిపురం కూడలిలో వైసీపీ నేత నిర్మిస్తున్న బహుళ అంతస్థుల నిర్మాణానికి మేలు చేకూర్చేలా అప్పటి టౌన్‌ప్లానింగ్ అధికారులు వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. ఆశీల్‌మెట్ట నుంచి సిరిపురం వరకు ఉన్న రోడ్డుని ఇప్పట్లో విస్తరించాల్సిన అవసరం లేకపోయినా సరే మాస్టర్‌ప్లాన్‌లో ఉందంటూ రూ.500 కోట్లు విలువైన టీడీఆర్‌ను జారీచేసేశారు. ఈ వ్యవహారంలో భారీగా డబ్బులు చేతులు మారాయనే ఆరోపణలు ఉన్నాయి. తాజాగా నాయుడుతోట జంక్షన్ నుంచి పోర్లుపాలెం వరకు ఉన్న ఆంధ్ర సిమెంట్ ఫ్యాక్టరీ రోడ్డుపై పెద్దగా వాహనాల రద్దీ లేనప్పటికీ విస్తరించాలంటూ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆగమేఘాల మీద ఆర్‌డీపీ చేసేశారు. టీడీఆర్ జారీకి ప్రయత్నాలు జరుగుతుండగా 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమవ్వడంతో ఆ ప్రక్రియను పక్కనపెట్టారు. టౌన్ సర్వేయర్ల పనితీరుపై, వారిచ్చే సర్టిఫికెట్లపై ఎస్టేట్ విభాగం ఉన్నతాధికారులుగానీ, టౌన్‌ప్లానింగ్ అధికారులు గానీ ఎందుచేతనో దృష్టిపెట్టడం లేదని జీవీఎంసీ అధికారులే పేర్కొంటు. తప్పుడు సర్టిఫికెట్లు ఇచ్చేవారిపై కఠినచర్యలు తీసుకుంటే జీవీఎంసీ ఆస్తులకు రక్షణ ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

'సుఖీభవ' అర్హుల జాబితాలు సిద్ధం

భీమునిపట్నం (రూరల్), జూలై 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో అన్నదాత సుఖీభవ, పీఎం కిషాన్ పథకాలకు సంబంధించి అర్హుల జాబితాలను ప్రదర్శించామని ఏఓ కోమలి తెలిపారు. గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. జాబితాలో అర్హుల పేర్లు నమోదు కాకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని, ఉద్యోగులు, ఆదాయ పన్ను చెల్లిస్తున్న వారు,మాజీ ఉద్యోగులు, మాజీ ప్రజాప్రతినిధులు పథకానికి అనర్హులు అని తెలిపారు.

సచివాలయానికి కంప్యూటర్ వితరణ

భీమునిపట్నం (రూరల్), జూలై 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెదనాగమయ్యపాలెం సచివాలయానికి దివీస్ కంపెనీ కంప్యూటరు, ప్రింటరు వితరణగా అందించింది. సచివాలయ కార్యదర్శి జీవన్ రాణికి వీటిని దివీస్ ప్రతినిధులు గురువారం అందజేశారు.

పద్మనాభం యుద్ధం నేటి తరానికి స్ఫూర్తి

పద్మనాభం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : పద్మనాభం యుద్ధం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మాజీ మంత్రి ఆర్ఎస్‌డీపీ అప్పలనర్సింహరాజు చెప్పారు. పద్మనాభంలో గురువారం నిర్వహించిన పద్మనాభ యుద్ధ కథానాయకుడు పూసపాటి రెండో విజయరామరాజు సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం కంటే 63 ఏళ్ల ముందుగానే పద్మనాభం యుద్ధం ద్వారా విజయరామరాజు ఈస్టిండియా కంపెనీపై తిరుగుబాటు చేశారన్నారు. అనంతరం రెండో విజయరామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు కె. దామోదరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు కె. రమణ, ఎంపీటీసీ సభ్యురాలు కె. లక్ష్మి, టీడీపీ నాయకులు నందీశ్వరరావు, కేవీ సత్యనారాయణ, రామరాజు, గెద్ద ప్రసాద్, సత్యనారాయణరాజు, సన్యాసిరావు పాల్గొన్నారు.

ఆర్ఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి

భీమునిపట్నం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి త్వరలో కమిటీ వేస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారని ఫస్ట్ ఎయిడ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్. సుగుణేశ్వరి తెలిపారు. గురువారం ఆమె ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. వెలగపూడి సచివాలయంలో మంత్రి యాదవ్‌తో పాటు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు జనార్దన్‌ను కలిశామన్నారు. ఆర్ఎంపీలకు వృత్తి రక్షణ కల్పించాలని కోరామన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని చెప్పారు.

మధ్యవర్తిత్వంతో కేసులు రాజీ

భీమునిపట్నం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : మధ్యవర్తిత్వం సమస్యల పరిష్కారానికి చక్కటి మార్గమని, దీనికి మధ్యవర్తిత్వ అవగాహన సదస్సులు ఎంతగానో దోహదపడతాయని భీమిలి మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, జడ్జి స్వాతి భవానీ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు భీమిలి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వ అవగాహన సదస్సులు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 16 వరకూ సదస్సులు జరుగుతాయని చెప్పారు.

వైసీపీలో కలకలం

... 5వ పేజీ తరువాయి

నిర్వహించడంపై 'జడ్పీ ఛైర్‌పర్సన్‌కు షాక్' శీర్షికతో గురువారం 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనం వైసీపీలో చర్చనీయాంశంగా మారింది. కొందరు 'ఆంధ్రజ్యోతి'లో కథనం క్లిప్పింగ్‌ను అధిష్ఠానానికి పంపించారు. దీంతో విశాఖలో ఏమి జరుగుతుందని జడ్పీటీసీ సభ్యులకు నేతలు ఫోన్ చేసి ఆరా తీశారు. జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర వ్యవహారశైలిపై కొందరు ఫిర్యాదులు చేశారు. జడ్పీటీసీ సభ్యులే కాదు...ఉమ్మడి జిల్లాలో చాలామంది నేతలు ఛైర్‌పర్సన్‌ను వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. మరో ఏడాది మూడు నెలలు మాత్రమే తమ పదవీకాలం ఉందని, అయినా జడ్పీటీసీ సభ్యులుగా ఏమి సాధించలేకపోయామని వాపోయారు. ఇదే విషయం శుక్రవారం సమావేశంలో చెప్పాలని సభ్యులు నిర్ణయించుకున్నారు. కాగా జడ్పీ ఛైర్‌పర్సన్ తరఫున కొందరు రంగంలోకి దిగి సభ్యులకు ఫోన్ చేసి వివాదాలు ఎందుకు?...కలిసి కూర్చుని మాట్లాడుకుందామని కోరినట్టు ప్రచారం సాగుతుంది.



ప్రదక్షిణలో పాల్గొన్న అర్చకులు, భక్తులు



జేవీ అగ్రహారం ఉగ్రనరసింహస్వామి ఆలయంలో భక్తులు

భక్తి శ్రద్ధలతో సౌమ్యగిరి ప్రదక్షిణ

భీమునిపట్నం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి కొండ సౌమ్యగిరి ప్రదక్షిణ గురువారం ఉత్సాహంగా సాగింది. ఉదయం 9 గంటలకు కొండ దిగువన గాలిగోపురం వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకుడు రొంపిచెర్ల లక్ష్మీనరసింహ ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ ప్రారంభమైంది. మార్గమధ్యలో నేరెళ్లవలస అగ్రహారంలో సంపత్ వినాయక ఆలయాన్ని, పద్మావతి గార్డెన్స్‌లో వేంకటేశ్వర ఆలయాన్ని భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం జయంతి అగ్రహారంలో వున్న ఉగ్ర నరసింహస్వామి ఆలయానికి చేరారు. అక్కడ ఆలయ ప్రధానార్చకుడు రొంపిచెర్ల సింగరాచార్యులు భక్తులకు నరసింహుని ఉగ్రరూపం విసర్జించి, శాంతిమూర్తిగా సౌమ్యగిరిపై వెలసిన ఘట్టాన్ని వివరించారు. అనంతరం ఉగ్రనరసింహమూర్తి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అక్కడి నుంచి గిరి ప్రదక్షిణకు ఉపక్రమించి సాయంత్రం జగన్నాథస్వామి ఆలయానికి చేరారు. అక్కడ ప్రసాద వితరణ జరిగింది. మార్గ మధ్యలో స్వచ్ఛంద సంస్థలు పులిహోర, మజ్జిగ, టాటా గ్లూకోజ్, బిస్కెట్లు, వాటర్ ప్యాకెట్లు వితరణ చేశారు.



కొమ్మాది : చంద్రంపాలెంలో సాయినాథుడికి అన్నాభిషేకం



సింహాచలం అప్పన్న స్వామి ఆలయంలో పూజలందుకున్న గురువులు

ఆలయాల్లో గురుపౌర్ణమి పూజలు

కొమ్మాది, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని అన్ని ఆలయాల్లోనూ గురు పౌర్ణమి పూజలు గురువారం ఘనంగా నిర్వహించారు. కొమ్మాదిలోని చంద్రంపాలెం జాతరగుట్ట దుర్గాలమ్మ ఆలయ ఆవరణలోని షిర్డీ సాయినాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు, జలాభిషేకం, పంచామృతాభిషేకం, పాలాభిషేకం, అన్నాభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం హారతి అనంతరం నాలుగు వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లాచంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు పిళ్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, తదితరులు పాల్గొన్నారు. పీఎంపాలెం ఆఖరి బస్టాప్ వద్ద ఉన్న షిర్డీ పద్మసాయి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత అన్నదానం ఏర్పాటు చేశారు.

కొండపేటలో అన్నసమారాధన

తగరపువలస : కొండపేటలో గురుపౌర్ణమి పురస్కరించుకుని యోగానంద ప్రార్థనా మందిరంలో రెండు వేలమందికి అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కేజీహెచ్ పూర్వపు సూపరింటెండెంట్ డాక్టర్ పత్రి శివానంద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాళ్ల శ్రీనివాసరావు, పట్ట వెంకటరావు, సేవా సమితి సభ్యులు సత్యానంద, యోగానంద, పురుషోత్తం, రమేశ్ పాల్గొన్నారు.

భీమునిపట్నం (రూరల్) : మండలంలోని మజ్జివలస ఆనంద ఆశ్రమంలో గురుపౌర్ణమి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి చెందిన వర్మ చిరంజీవి స్వామీజీని బీజేపీ పద్మనాభం మండల అధ్యక్షురాలు తమటాపు నాగమణి, ఆ పార్టీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు రుపాకుల రవికుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాలూరి కృష్ణారావు, మచ్చ సోమేశ్, రెడ్డిపల్లి శ్రీనివాసరావు, భరత్ కుమార్, ఆశ్రమ నిర్వాహకులు సూరిబాబు పాల్గొన్నారు.

మానం ఆంజనేయనగర్‌లో...

మధురవాడ : జీవీఎంసీ ఏడో వార్డు పరిధిలోని మానం ఆంజనేయనగర్‌లో షిర్డీసాయికి భక్తులు పూజలు చేశారు. కళానగర్‌లోని బాబా ఆలయంలోనూ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జోన్ -2 జడ్పీ కనకమహాలక్ష్మి, కార్పొరేటర్ మంగమ్మ, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాక్షినగర్ : కైలాసగిరి కూడలిలో ఉన్న సాయిబాబా ఆలయంలో ఆలయ ధర్మకర్త రుద్రరాజు రమేశ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నసమారాధనలో భక్తులు బాబా ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం హారతి, పల్లకి సేవా, భజనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యవర్గ సభ్యులు తారనాథ్ శర్మ, ముఖేష్, మంగ, వెంకట్రావు, మాధవి, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎండాడలో ఉన్న కోదండ రామాలయం, గణపతి సాయి, పశుపతినాథేశ్వరస్వామి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

సాగర్‌నగర్ : సాగరేశ్వరాలయం ఆవరణలో ఉన్న షిర్డీసాయి ఆలయంలో గురు పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. బాబాను వందలాది మంది భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్నదానం ఏర్పాటు చేశారు.

సింహాచలంలో..

సింహాచలం : జీవీఎంసీ 98వ వార్డు విజినిగిరిపాలెంలోని ఉమా చంద్రమౌళేశ్వరస్వామి సన్నిధిలో గురు పూజ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఆవరణలోని జగద్గురు ఆదిశంకరాచార్యులు, భగవద్రామానుజాచార్యులు, గురురాఘవేంద్రస్వామి, వేదవ్యాసుడు, కంచి పీఠాధిపతుల పటాలను ఉంచి పూజలు జరిపారు.

కుర్రపల్లి పాఠశాలలో...

పద్మనాభం : మండలంలోని కుర్రపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్టు, బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు శశికళ, తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకుడు రూపాకుల రవికుమార్, బీజేపీ మండల అధ్యక్షురాలు టి. నాగమణి, నాయకులు కృష్ణారావు, రెడ్డిపల్లి శ్రీను, సోమేశ్, తదితరులు పాల్గొన్నారు.

పండగ వాతావరణంలో పీటీఎం

- తల్లిదండ్రులకు ప్రత్యేక స్వాగత ఏర్పాట్లు
- పాఠశాలకు తోరణాలు, పూలదండలతో అలంకరణ
- పిల్లలను తీర్చిదిద్దడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులే కీలకం : కలెక్టర్ హరేంధిర ప్రసాద్



ఆరిలోవ : తోటగరువు ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు


వెంకోజీపాలెం : మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీవిద్య, పాల్గొన్న తల్లిదండ్రులు


ఎంవీపీ కాలనీ : జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ మీట్‌లో పాల్గొన్న కార్పొరేటర్‌మంగవేణి, విద్యార్థుల తల్లిదండ్రులు

ఆరిలోవ, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : పిల్లలకు తల్లిదండ్రులే తొలి గురువులని, పిల్లల లక్ష్య సాధనలో తల్లితండ్రులు తోడ్పాటు చాలా అవసరమని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం తోటగరువు హైస్కూలులో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ (పీటీఎం)ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ.. చిన్నారుల కోసం తల్లితండ్రులు కొంత సమయాన్ని కేటాయించాలని, పాఠశాల నుంచి పిల్లలు వచ్చిన తరువాత కుశల ప్రశ్నలతో వారిని ఉత్తేజపరచాలని సూచించారు. పిల్లల మనసులో భావాలను గ్రహించే ప్రయత్నం చేయాలన్నారు. పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువులపై ఎంత బాధ్యత ఉందో తల్లిదండ్రులపై కూడా అంతే బాధ్యత ఉంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య స్నేహ పూర్వక వాతావరణం కల్పించడమేపీటీఎం ఉద్దేశమన్నారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ఉంటున్నాయన్నారు. తాము కూడా ప్రభుత్వ బడుల్లో చదువుకున్నవారమే అన్నారు. ప్రాథమిక దశలో పిల్లలకు నాణ్యమైన విద్య అందినపుడు భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. అలాంటి నాణ్యమైన విద్య నేడు ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తోందన్నారు. ప్రభుత్వం అనేక పథకాలు అందిస్తోందన్నారు. ఇటీవల తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15 వేలు అందించామని తెలిపారు.

అనంతరం తల్లితండ్రులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, ఏసీపీ చంద్రశేఖర్, 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, పాఠశాల ప్రధానోధ్యాయురాలు దుర్గాభవానీ, స్థానిక నాయకులు పాల్గొన్నారు

అలాగే 11వ వార్డులో గల ఆరిలోవ మండల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో టీడీపీ 11వ వార్డు ఇన్ చార్జి రాగతి అచ్యుతరావు, టీడీపీ 10వ వార్డు అధ్యక్షుడు ఎం.రాజారావు, 12వ వార్డు అధ్యక్షుడు గాడి సత్యం తదితరులు పాల్గొన్నారు. పెదగదిలి జంక్షన్‌లో గల మండల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పీటీఎంలో టీడీపీ 9వ వార్డు ఇన్‌చార్జి బుడుమూరు గోవింద్, టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి పోలారావు తదతరులు పాల్గొన్నారు. శ్రీకృష్ణాపురంలో గల అంబేద్కర్ గురుకులంలో నిర్వహించిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థుల తలితండ్లులు పాల్గొన్నారు. వారందరికీ పాఠశాలలో భోజనాలను ప్రిన్సిపాల్ వంకర రత్నవల్లి ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా పలు ఆటల పోటీలను నిర్వహించి వారికి బహుమతులను ప్రదానం చేశారు, పీటీఎం కార్యక్రమాల నిర్వహణ నేపథ్యంలో పాఠశాలలను మామడి తోరణాలు, పూలదండలతో అందంగా అలంకరించారు. దీంతో ఆయా పాఠశాలల వద్ద పండగ వాతావరణం నెలకొంది.

లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలి : ఎమ్మెల్సీ చిరంజీవి

మద్దిలపాలెం, జూలై 10 : విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా ముందుకు వెళ్లాలని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి పేర్కొన్నారు. డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏ రంగంలోనైనా లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ధారించుకుని ఆ దిశగా ప్రయాణించాలన్నారు. లక్ష్యాన్ని సాధించాలంటే కేవలం చదువులో మెరిట్ ఉంటే సరిపోదని, ఆ రంగంలో నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. సచిన్ టెండూల్కర్ ఏ స్కూల్లోనూ టాపర్ కాదని, అయినా అతడి గురించి పాఠ్య పుస్తకాల్లో చదివేంతగా క్రికెట్‌లో ఎదిగాడన్నారు. ఎంచుకున్న రంగంలో మెలకువలు నేర్చుకొని నైపుణ్యాన్ని సాధిస్తే ఎవరికైనా విజయం వరిస్తుందన్నారు. లక్ష్యం సాధించే క్రమంలో ఫెయిల్యూర్స్ ఎదురైతే కుంగిపోవద్దన్నారు. థామస్ ఆల్వా ఎడిషన్ 1500 సార్లు విఫలం అయిన తర్వాతే బల్బును కనిపెట్టాడని, అబ్రహం లింకన్ ఎన్నికల్లో పదేపదే ఓటమి చెందిన తర్వాతే అమెరికా అధ్యక్షుడు కాగలిగాడన్నారు. ఫెయిలూర్స్ ఎదురైనా ప్రయత్నం ఆపకూడదన్నారు. విజయం పూలపాన్పు కాదని, అనేక కష్టాలు ఎదురవుతాయని, అయినా నిరాశ పడకుండా పట్టుదలతో శ్రమిస్తే సక్సెస్ అందుతుందన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు ఆర్జేడీ ఎం.ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు.ఉచితంగా పుస్తకాలు. భోజనం అందిస్తున్నామన్నారు. శతశాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రణాళికబద్ధమైన విధానాలను అవలంబిస్తున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ బి. సుజాత మాట్లాడుతూ కృష్ణా కళాశాలలో కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా సదుపాయాలు ఉన్నాయన్నారు.నిష్ణాతులైన అధ్యాపకులు ఉన్నారన్నారు.డ్రగ్స్ వినియోగం వలన కలిగే దుష్ఫలితాలపై అవిగాహన కల్పిస్తున్నామన్నారు. ఈగల్ టీం ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాలు జోలికి వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సన్యాసిరావు, వేదవ్యాస్, ఆర్పీ నాయుడు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వెంకోజీపాలెంలో..

వెంకోజీపాలెం, జూలై 10(ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 15వ వార్డులోని పాత వెంకోజీపాలెం జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్, టీచర్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వద్ద పిల్లలకు నాణ్యమైన బోధన అందుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మళ్ల వెంకట్, సంపంగి సురేష్, శరగడం సుధాకర్, సీహెచ్ జ్యోతి, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది, స్కూల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎంవీపీ కాలనీలో..

ఎంవీపీ కాలనీ, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీలోని జీవీఎంసి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పీటీఎంలో 18వ వార్డు కార్పొరేటరు గొలగాని మంగవేణిపోలారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులకు తల్లిదండ్రుల సహకారం ఉంటే పిల్లల విద్యలో మరింత పురోగతి సాధించడం సులభమవుతుందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రవి సిద్ధార్థ, ఎక్స్ అఫిషియో సభ్యులు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. జీవీఎంసీ 19వ వార్డు పరిధిలోని వాసవానిపాలెం ప్రభుత్వ మత్స్యకార పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్కూల్ కమిటీ చూర్మన్ పేర్ల భాస్కరరావు పాల్గొన్నారు. మిస్టర్ ఏ సంస్థ అధినేత చీపల్లి అజయ్‌కుమార్ ప్రత్యేక అతిథిగా పాల్గొని, తన వంతుగా పిల్లలకు అవసరమైన పుస్తకాలు, ఆట వస్తువులను అందజేస్తానని హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహపంక్తి భోజనం చేశారు.

నైతిక విలువలతో కూడిన బోధన అవసరం

- వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ప్రణవ్ గోపాల్

పెదవాల్తేరు, జూలై 10 : (ఆంధ్రజ్యోతి) : పిల్లలకు చిన్న తనం నుంచే నైతిక విలువలతో కూడిన విద్య నేర్పాలని వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. ఈస్టుపాయింట్ కాలనీలో గల కేడీపీఎం హైస్కూలులోగురువారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనంలోనే నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తే వారు ఉత్తమ భావి భారత పౌరులుగా తయారవుతారన్నారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలకి మంచి విలువలతో కూడుకున్న చదువుతో పాటుగా సనాతన సంప్రదాయాలు తెలియజేయాలన్నారు. అలాగే ప్రతి విద్యార్థి మీద కూడా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించి వారి ఉన్నతకి దోహదపడాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం బోజనం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయుకులు బైరెడ్డి పోతన్న రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమతి బాయ్, దశరథ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసుల రాజీతో బహుళ ప్రయోజనాలు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు



సమావేశంలో మాట్లాడుతున్న జ్డిస్ చిన్నంశెట్టి రాజు

విశాఖ లీగల్, జూలై 10(ఆంధ్రజ్యోతి): కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకుంటే బహుళ ప్రయోజనాలు పొందవచ్చునని జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు అన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయసేవ ప్రాధికార సంస్థ కార్యాలయంలోని గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పౌరశిక్షా స్మృతి పరిధిలోని సెక్షన్ 89 ప్రకారం రాజీఅయిన సివిల్ కేసులను ప్రాథమిక దశలోనే మధ్యవర్తిత్వానికి పంపిస్తామన్నారు. ఇరుపక్షాల కక్షిదారులు సానుకూల వాతావరణంలో కేసులు పరిష్కరించుకుంటే ఎన్నో లాభాలు పొందవచ్చునన్నారు. రాజీకి వచ్చిన కేసులను కక్షిదారులకు న్యాయవాదులు వివరించాలని అన్నారు.

న్యాయసేవ ప్రాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసి నాయుడు మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసులు రాజీ అయితే బాధితులు చెల్లించిన కోర్టు ఫీజు తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణపొందిన న్యాయవాదులు, న్యాయమూర్తులు పాల్గొన్నారు.

రోడ్డుపై పసికందు

- శిశువును ఎవరో విసిరేసినట్టు అనుమానం
- కేజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి

మద్దిలపాలెం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : ఏ తల్లి కన్న బిడ్డో గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి రోడ్డుపైకి విసిరిపారేశారు. తల్లిఒడిలో వెచ్చగా నిదురించాల్సిన పసికందును నడిరోడ్డుపై చెత్త పారవేసినట్టు పారేశారు. పురుడు పోసుకున్న శిశువు కనికరం లేని మనుషులు చేసిన పాపానికి లోకం చూడకుండానే కన్ను మూసింది. హృదయవిదారక ఈ సంఘటన బుధవారం అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో మద్దిలపాలెం ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక రాజరాజేశ్వరి ఆలయం దరి జరిగింది. తలనిండా గాయాలతో నడిరోడ్డుపై పడి ఉన్న మగ శిశువు బుధవారం రాత్రి గిరిప్రదక్షిణ చేస్తున్న భక్తుల కంటపడింది. వారంతా చుట్టూ చేరడంతో స్థానికులు గమనించి అక్కడకు చేరుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చేలోగా మానవత్వంతో శిశువు కింద వస్త్రం వేసి పైన పడుకోబెట్టారు. పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పసికందును పరిశీలించారు. తలపై తీవ్రగాయాలై రక్తస్రావం అవుతుండడంతో శిశువును ఎవరో విసిరి పారేశారని భావిస్తున్నారు. గాయాలై కొన ఊపిరితో ఉన్న పసికందును ముందుగా సమీపంలోని రెండు ప్రైవేటు ఆస్పత్రులకు తీసుకుని వెళ్లగా, వారు చికిత్స చేయడానికి నిరాకరించారు. మరో ఆస్పత్రికి తీసుకెళ్లగా, అక్కడి వైద్యులు ప్రాథమిక వైద్యం చేసి కేజీహెచ్‌కు పంపించారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మగ శిశువు మృతి చెందింది. మానవత్వం మరిచి లోకం తెలియని పసికందు మృతికి కారకులైన వ్యక్తులను పట్టుకోవడానికి ఎంవీపీ కాలనీ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఏసీపీ అన్నెపు నర్సింహమూర్తి నేతృత్వంలో సీఐ మురళీ. ముగ్గురు ఎస్ఐలు విచారణలో పాల్గొని సీసీ కెమెరాలు పుటేజీలను పరిశీలించి విచారణ చేస్తున్నారు.

ఏయూను సందర్శించిన ఐసాయ్ సంస్థ ప్రతినిధులు


వీసీ రాజశేఖర్‌తో మాట్లాడుతున్న ఐసాయ్ బృందం ప్రతినిధులు

వెంకోజీపాలెం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : టోక్యో నుంచి విచ్చేసిన ఐసాయ్ గ్లోబల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ అధికారి మకోటో హోకెట్సు, ఇతర ఐసాయ్ అధికారుల బృందం ఏయూను గురువారం సందర్శించారు. ముందుగా వీసీ జీపీ రాజశేఖర్‌ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీరిని విశ్వవిద్యాలయం తరపున వీసీ ఘనంగా సత్కరించారు. అనంతరం పాలకమండలి సమావేశ మందిరంలో ఏయూలోని విభాగాల ఆచార్యులతో ఐసాయ్ సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఐసాయ్ ప్రతినిధులు మాట్లాడుతూ విశాఖలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)ని నెలకొల్పే ప్రతిపాదనతో ఉన్నట్టు తెలియజేశారు. విశాఖ నగరంలో నెలకొల్పే జీసీసీ సంస్థ ద్వారా వరల్డ్ వైడ్ ఆపరేషన్స్ నిర్వహించే ఆలోచనలు ఉన్నాయన్నారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ సంస్థకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు.

ఏయూ వీసీ రాజశేఖర్ మాట్లాడుతూ విశాఖ నగరం అన్ని విధాలుగా ఐసాయ్ సంస్థ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ) కేంద్రాన్ని నెలకొల్పేందుకు అనువైన ప్రాంతమన్నారు. అలాగే ఏయూ తరపున జీసీసీ నెలకొల్పేందుకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామన్నారు. విశ్వవిద్యాలయం నుంచి అవసరం మేరకు ఒక కో-ఆర్డినేటర్‌ను నియమిస్తామని వీసీ తెలిపారు. వర్సిటీ విద్యార్థులకు సైతం ఉపయుక్తంగా ఇంటర్న్ షిప్ కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని ఇంటర్న్షిప్ క్యాలెండర్‌ను రూపొందిస్తామన్నారు. ఫ్యాకల్టీ ఎంగేజ్‌మెంట్ ప్రోగ్రామ్స్ కోసం కూడా ప్రతిపాదనలు జరిపారు. అలాగే కంప్యూటర్ సైన్సు, ఐటీ, ఆ హబ్‌లతో కలిసి ప్రణాళిక బద్ధంగా ముందడుగు వేసేందుకు చర్చలు జరపాలన్నారు. సాంకేతికపరంగా వర్సిటీని అన్ని విదాలుగా ఎల్లప్పుడూ సహాయకారిగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఐసాయ్ సంస్థ ప్రతినిధులు కియోటోడా, డాక్టర్ గిరిష్ దీక్షిత్, జోసఫ్ కిరణ్‌కుమార్, ఆచార్య ఎం.శశి, డీన్ ఔట్రీచ్ కె.రమసుధా, ఆ హబ్ సీఈవో రవి ఈశ్వరరావు తదితయులు పాల్గొన్నారు.

'జీవీఎంసీ యూనియన్లు అన్నీ ఏకతాటిపైకి రావాలి'

విశాఖపట్నం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్లు అన్నీ ఏకతాటిపైకి వచ్చి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని సీఐటీయూ గౌరవాధ్యక్షుడు పి.వెంకటరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జీవీఎంసీలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల కోసం చాలాకాలంగా పోరాటం చేస్తున్నా అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నీటి సరఫరా విభాగంలోని అవుట్ సోర్సింగ్ స్కిల్డ్ కార్మికులకు వేతనాలు పెంచేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపినా ఇంతవరకూ అమల్లోకి రాకపోవడం ఇందుకు నిదర్శనమన్నారు. జీవీఎంసీలోని యూనియన్లు అన్నీ జేఏసీగా ఏర్పడి ఈ నెల 12 నుంచి సమ్మెలోకి దిగితేనే గానీ సమస్యలు పరిష్కారం అయ్యే పరిస్థితి కనిపించడంలేదన్నారు.

జాలారిపేట స్కూలుకు వాటర్ ఫిల్టర్ వితరణ

ఎంవీపీ కాలనీ, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 19వ వార్డు పరిధిలోని జాలారిపేట జీవీఎంసీ పాఠశాలకు మంచినీటి శుద్ధి చేసే యంత్రాన్ని వైశ్యరాజు జ్యుయలర్స్ గురువారం విరాళంగా అందజేసింది. ఈ మేరకు సంస్థ ఎం.డి. నరేష్, డైరెక్టర్ ఫాల్గున యంత్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజు, రవికుమార్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **తమ్ముడు** : మెలోడి, శ్రీ వెంకటేశ్వర, శ్రీరామా, కామేశ్వరి, గోకుల్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక)
- **జురాసిక్ వరల్డ్** : జగదాంబ, రమాదేవి
- **కన్నప్ప** : జగదాంబ, కిన్నెర, శ్రీకన్య, లీలామహల్, నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి). లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ),
- **కుబేర** : సంగం, ఊర్వశి (కంచరపాలెం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **ఎఫ్.1** : రమాదేవి, జగదాంబ,
- **మార్గన్** : శారద, శరత్, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 22, టమాటా 32, వంకాయలు (తెలుపు) 42, వంకాయలు (నలుపు) 44, బెండకాయలు 40, పచ్చిమిర్చి 70, కాకరకాయలు 36, బీరకాయలు 45, ఆనపకాయ 20, కాలీఫ్లవర్ 40, క్యాబేజీ 22, క్యారెట్ 46, దొండకాయలు 46, బంగాళదుంపలు 18, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 66, అల్లం (పాతది)50, బరబాటి 38, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 45, బద్దచిక్కుడు 50, దోస కాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 85, కొబ్బరికాయ (పెద్దది) 30, బీన్స్ (పెన్సిల్) 100, కీరదోస 34, కాప్సికమ్ 80, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 36, చిలగడదుంపలు 36, కంద 60, దేముడు చిక్కుడు 78, గోరు చిక్కుడు 44, కూర పెండలం 30, బ్రకోలి 45, నూల్‌కోల్ 34, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 4 , చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెం డలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్)	
(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	540
విజయనగరం	544
శ్రీకాకుళం	544

బ్రాయిలర్	
రైతు ధర	75
లైవ్ ధర	95
విత్ స్కిన్	160
స్కిన్‌లెస్	170

వైభవంగా గురుపౌర్ణమి పూజలు

- ఉదయం నుంచి ఆలయాలకు క్యూ కట్టిన భక్తులు
- షిర్డీ సాయిబాబు ఆలయంలో ప్రత్యేక పూజలు


ఆరిలోవ : పూజలు అందుకొంటున్న సాయిబాబా


వెంకోజీపాలెం : ప్రత్యేక అలంకరణలో సాయిబాబా


ఎంవీపీ కాలనీ : పూజలో పాల్గొన్న భక్తులు


వెంకోజీపాలెం : ఎల్లమాంబ నగర్‌లో అన్నసమారాధన

వెంకోజీపాలెం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : సాయి నామస్మరణంతో ఆలయాలన్ని మారుమోగాయి. గురు పౌర్ణమి సందర్భంగా గురువారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, సాయినాథుడికి అన్నాభిషేకం చేసి, అదే అన్నంతో భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

పాతవెంకోజీపాలెంలోని శ్రీసీతారామ సేవా సంఘంఆధ్వర్యంలో సాయినాథుడినికి పంచామృతాభిషేకం, విభూది, చందనాలతో అభిషేకాలను జరిపారు.అనంతరం అర్చకులు రంపా రామ్మోహన్ శర్మ, రంపా మురళి శర్మలు ఉత్సవ విగ్రహానికి క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం చేశారు. అనంతరం భక్తులతో అన్నాభిషేకం నిర్వహించి ఆ అన్నంతో మధ్యాహ్నం అన్నసమారాధన చేపట్టారు. సాయంత్రం సాయినాథుడి ఉత్సవ విగ్రహాన్ని ఊరూర పల్లకిలో ఊరేగించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ మళ్ల అప్పలరాజు, సంఘం గౌరవ అధ్యక్షుడు మళ్ల పోలిరాజు, అధ్యక్షుడు కర్రి వెంకట అప్పారావు, ఇతర కార్యవర్గ సభ్యులు పెంటకోట ప్రకాష్, బొడ్డేటి రామకృష్ణ, కర్రి రవి, యల్లపు శ్రీను, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల రవికుమార్, ఇతర సభ్యులు, గ్రామస్థులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అలాగే యల్లమాంబ నగర్ కాలనీ, హెచ్‌బీ కాలనీ శివాలయం సముదాయంలో ఉన్న సాయిబాబా ఆలయంలోనూ గురుపౌర్ణమి ఉత్సవాలు వైభవంగా చేపట్టారు. తెల్లవారు జాము నుంచి ప్రత్యేక పూజలు, అన్నాభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు సంతోష్‌శర్మ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం అన్నసమారాధన చేపట్టారు. ఈ కార్యక్ర మంలో కాలనీ వాసులు పీల వెంకట పరదేశినాయుడు, కాళ్ల కుమార్, కాళ్ల జగదీష్, పాల్గొన్నారు.

కొత్త వెంకోజీపాలంలోని సాయిబాబా ఆలయంలో గ్రామ సేవా సంఘం, శ్రీ సద్గురు సాయినాథ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన గురుపౌర్ణమి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు ప్రభాకర్ శర్మ, సుబ్రహ్మణ్యశాస్త్రి తెల్లవారు జాము నుంచి సాయినాథుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అన్నంతో అన్నాభిషేకం చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన చేపట్టారు. ఈ సందర్భంగా సాయినాథుడి ఎదుట గ్రామస్థులంతా వివిధ రకాల మిఠాయిలు, తినుబండారాలను ప్రసాదంగా ఉంచి, సాయంత్రం అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో గ్రామ సేవా సంఘం అధ్యక్షుడు ఆడారి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సూరిశెట్టి సిమ్మినాయుడు, ప్రధాన కార్యదర్శి పీల ప్రేమ్ కిరణ్, కార్యదర్శి మళ్ల రవికుమార్, ఇతర కార్యవర్గ సభ్యులు, శ్రీ సద్గురు సాయినాథ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మద్దాల శివానందం, ఇతర కార్యవర్గ సభ్యులు, కాళ్ల శంకర్, బోర ధన రెడ్డి, మద్దాల వీర వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : గురుపౌర్ణమి సందర్భంగా గురువారం ఆరిలోవలో గల పలు షిర్డీ సాయిబాబా ఆలయాల్లో సాయినాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విమ్స్ ఆస్పత్రి ఎదురుగా బీఆర్‌టీఎస్ రోడ్డుకు ఆనుకొని ఉన్న షిర్డీ సాయి సంస్థాన్ ఆలయంలో సాయి నాథునికి ఆలయ కమిటీ చైర్మన్, రిటైర్డ్ ఐజీ బీవీ రమణ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సాయి నాథుడికి పవిత్ర జాలాలు, సుగంధ ద్రవ్యాలు, పంచామృతాలతో వేద పండితుల మంత్రోచ్చరణ, మంగళ వాయిద్యాల నడుమ పూజలు నిర్వహించారు. పలు రకాల మిఠాయిలను నేపథ్యంగా పెట్టారు. ఆలయ ప్రాంగనమంతా సాయినామ స్మరణతో మార్మోగింది. మధ్యాహ్నం భక్తులకు మహా అన్న ప్రసాదం అందించారు. చినగదిలిలో గల నార్త్ షిర్డీ సాయి బాబా ఆలయంలో భక్తులు తమ స్వహస్తాలతో స్వామికి అన్నాభిషేకం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఆలయ చీఫ్ ట్రస్టీ వానపల్లి అప్పారావు ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆదర్శనగర్‌లోని షిర్డీ సాయి బాబా ఆలయంలో సాయినాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ట్రస్టీ బండి గోవర్ధన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు అన్నాభిషేకంలో పాల్గొన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మద్దిలపాలెంలో..

మద్దిలపాలెం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : శివాజీపాలెం షిర్డీసాయి ఆలయంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో కాగడ హారతి మొదలుకుని సాయంత్రం వరకు పూజలు జరిపారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో స్వామి వారికి పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించి వేలాది మంది భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు. పూజల్లో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ పాల్గొన్నారు. భక్తులకు ఆయన చేతుల మీదుగా అన్నం వడ్డించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దువ్వి నాగరాజు, దువ్వి స్వామి, ఒమ్మి అప్పారావు, బుద్దాల కృష్ణ, మువ్వల మౌళి, నందరమేష్, మురళీశర్మ, పీతల గోవింద్, పెసల శ్రీను పాల్గొన్నారు.

ఎంవీపీ కాలనీలో..

ఎంవీపీ కాలనీ, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ప్రేమసదన్‌లో గురువారం గురుపూర్ణిమ పూజలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నాలుగు గంటల నుంచి ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి క్షీరాభిషేకం నిర్వహించిన అనంతరం శ్రీసత్యసాయి సహస్రనామ పుష్పార్చన, షోడశోపచార పూజలు చేశారు. మధ్యాహ్నం నారాయణ సేవ, అనంతరం సమితి గాయకుల నామ సంకీర్తనలు నిర్వహించారు. వేడుకల్లో శ్రీ సత్యసాయి సేవా సంస్థల పదాధికారులు, సేవా సమితి విశాఖ సిటీ కన్వీనర్ డీవీవీఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అలాగే నాలుగో సెక్టరులోని షిర్డీసాయి ఆలయంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వ బ్రాహ్మణ సాంఘిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కాగడా హారతి, పంచామృతాభిషేకం, 108 కలశాలతో ఊరేగింపు, అన్నాభిషేకం, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు.


విశేషాలంకరణలో ఎంవీపీ కాలనీలోని సాయినాథుడు

పెదవాల్తేర్‌లో..

పెదవాల్తేరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : ఈస్టుపాయింట్ కాలనీలో గల ఈస్ట్ షిర్డీసాయి బాబా ఆలయం కమిటీ ఆధ్వర్యంలో సాయినాథుడికి వివిధ రకాల పండ్లు, స్వీట్స్‌తో ఆలయ కమిటీ సభ్యులు అలంకరించారు. పరిసర ప్రాంతాల నుంచి మహిళలు తెల్లవారిజాము నుంచే ఆలయాలకి చేరుకుని సాయినాథుడిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అబ్బులు, మణిదార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నతికి ప్రభుత్వం కృషి : ఎంపీ శ్రీభరత్



అక్కయ్యపాలెం : మాట్లాడుతున్న ఎంపీ శ్రీభరత్



విద్యార్థులు, తల్లిదండ్రులతో ఫొటో ఫ్రేమ్‌లో దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



మురళీనగర్ : విద్యార్థినికి జ్ఞాపిక అందజేస్తున్న ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు



మర్రిపాలెం : మాట్లాడుతున్న హెచ్‌ఎం వసంతకుమారి

అక్కయ్యపాలెం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు ఉన్నతంగా ఎదగడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎం.శ్రీభరత్ పేర్కొన్నారు. గ్రేటర్ 26వ వార్డు ఎన్జీజీవోస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని జయంతి రాధాకుమారి ఆధ్వర్యంలో గురువారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనఆయన జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్స్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లోకేశ్ చర్యలు ప్రశంసనీయమన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండేందుకు అందరూ కలిసి పని చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. స్కూళ్ళ పరిసరాల్లో మత్తు పదార్థాల ప్రభావం కనిపించకుండా ఉండేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇటువంటి సమావేశాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. మంచి మార్కులతో పాటు అన్ని రంగాల్లో ముందుండే వారే ఉన్నత స్థాయిలో ఎదుగుతారన్నారు. సమావేశంలో కార్పొరేటర్ ముక్కా శ్రావణి, టీడీపీ అధ్యక్షుడు ముక్కా శ్రావణి, ఎంఈవో బాలామణి, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు వంగల అప్పలరాజు, సీనియర్ ఉపాధ్యాయుడు ఆర్.శ్రీనివాసరావు, ఎన్‌సీసీ ఆఫీసర్ ఎంఎన్‌వీ విశ్వనాథం, ఉపాధ్యాయులు జ్యోతి, రత్నం, నిర్మల, కిశోర్, అప్పారావు, ప్రభాకర్, శ్యామల, గ్లోరి, సునీత పాల్గొన్నారు.

దొండపర్తిలో..

దొండపర్తి, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 42వ వార్డు రైల్వే న్యూ కాలనీలోని కేఎస్‌ఎం ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యావ్యవస్థను మార్పు దిశగా నడిపేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు సమాజం నుంచి పూర్తి మద్దతు అవసరమని చెప్పారు. ఇటువంటి సమావేశాలు పాఠశాల స్థాయిలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచి, విద్యార్థుల మానసిక వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎంపీ శ్రీభరత్ భోజనం చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీతమ్మధారలో..

సీతమ్మధార, జూలై 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పనలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయం కీలకమని, పాఠశాల్లో విద్యా నాణ్యత, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి తమ వంతు సహకారం అందిస్తామని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. సీతమ్మధార పి అండ్ టీ కాలనీలో గల నెహ్రూ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని, ఉన్నత స్థానాలకు చేరే విధంగా ఉత్తమమైన విద్యను అందించాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ నజీర్, వార్డు అధ్యక్షులు బర్ల బాలకృష్ణ, హెచ్‌ఎం రాము, టీడీపీ నాయకుడు గొంప ధర్మరావు, వసంతరావు, పాఠశాల ప్రిన్సిపాల్ రాము, హరిత,సునీత తదితరులుపాల్గొన్నారు.

మర్రిపాలెంలో..

మర్రిపాలెం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : బర్మాకాలనీలో గల జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో పండుగ వాతావరణంలో పీటీఎం నిర్వహించారు. పెద్దఎత్తున తల్లిదండ్రులు విచ్చేయగా, వారికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంతకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో లోటుపాట్లపై తల్లిదండ్రులు, ఉపాధ్యా యుల మధ్య చర్చ జరిగి అవసరమైన చర్యలు తీసుకొనేందుకు అవకాశం ఏర్పడుతుందన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. అనంతరం.. పీటీఎం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు రజనీశ్రీ, నరేష్, అఖిల్, మాధవి, లక్ష్మీకృష్ణవేణి, గౌతమి,ఆనంద్, దేవులనాయుడు, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

కంచరపాలెంలో..

కంచరపాలెం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 56వ వార్డు పరిధిలో గల ఆర్పీపేట ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, కె.కాలనీ పాఠశాలల్లో గురువారం పీటీఎం సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా జీవీఎంసీ ఆర్పీపేట ఉన్నత పాఠశాల్లో నిర్వహించిన వేడుకలకు హెచ్‌ఎం ఎం,రాజ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వారి తల్లుల పాదాలను కడిగి వందనం చేయించారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు, పురుషులకు టగ్ ఆఫ్ వార్ నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. పాఠశాలల్లో మెరిట్ సాధించిన పూర్వ విద్యార్థులతో మాట్లాడించి వారి అనుభవాలను ప్రస్తుత విద్యార్థులతో పంచుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎన్.చంద్రశేఖర్, ఎస్వీ రమణ. చుక్‌బాబుతో పాటు ఎస్‌ఎంసీ సభ్యులు, పూర్వ విద్యార్థులు, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సెయింట్ జోసెఫ్ కళాశాలలో...

జ్ఞానాపురం : జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ కళాశాల ,సెక్రెట్ హార్ట్ బాలికల పాఠశాల, సోఫియా కళాశాల, అల్లిపురంలోని ఎంజీఎం ఉన్నత పాఠశాల, వైర్లస్ కాలనీ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ లో మెగా పేరెంట్, టీచర్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రు లకు పలు పోటీలు నిర్వహించి, బహుమతులు అందించారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్లు భీశెట్టి వసంతలక్ష్మి, కందుల నాగరాజు, న్యాయవాదిమాధవి పాల్గొన్నారు.

డాబాగార్డెన్స్‌లో..

డాబాగార్డెన్స్, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిద్దిడంలో గురువులు, తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైనదని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. 31వ వార్డు డాబాగార్డెన్స్ రమాదేవి ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేశ్ విద్యా రంగంలో వినూత్నమైన మార్పులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు.

ఏవీఎన్ కళాశాలలో..

మహారాణిపేట : ఏవీఎన్ కళాశాలలోనూ మెగా పేరెంట్, టీచర్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఏవీ అదీప్ భానోజీరావు మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులతో సమావేశం వల్ల ఉపాధ్యాయులతో సమన్వయం ఏర్పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. సింహాద్రి నాయుడు, పైడి రజనీ, కృష్ణ కుమారి పాల్గొన్నారు. మహారాణిపేటలోని జీవీఎంసీ పాఠశాలలోనూ సమావేశం నిర్వహించారు, విద్యార్థులు తల్లిదండ్రుల పాదాలను కడిగి పూజ చేశారు. వన్‌టౌన్‌లోని క్వీన్‌మేరీ పాఠశాలలో జరిగిన కార్యక్ర మానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మురళీనగర్‌లో..

మురళీనగర్, జులై 10 (ఆంధ్రజ్యోతి) : బర్మా క్యాంప్ జీవీఎంసీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ఘనంగా పీటీఎం సమావేశాలు నిర్వహించారు. మాధవధార హైస్కూలులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు హాజరై విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా చదువుల ప్రగతి వివరాలను హెచ్‌ఎం బి.హేమలతను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకుని విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ టి.పద్మజ, టీడీపీ 50వ వార్డు అధ్యక్షుడు ఎస్.వరప్రసాద్, జనసేన నాయకులు హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు మాధవధార ప్రాంత ప్రైవేటు బడుల్లోనూ పీటీఎం నిర్వహించారు.

అక్కయ్యపాలెంలో..

అక్కయ్యపాలెం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ 44వ వార్డు ముస్లిం తాటిచెట్లపాలెంలోని జీవీఎంసీ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో గురువారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటో ఫ్రేమ్‌లో పేరెంట్స్ విద్యార్థులు ఫొటో తీసుకున్నారు. అనంతరం మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు రాఘవేంద్రరావు, డి.రాంప్రసాద్, నాయకులు పడాల పరమేష్, మళ్ళలక్ష్మి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

అక్కయ్యపాలెం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : నిర్వహణ పనులు చేపడుతున్నందున శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఈపీడీసీఎల్ ఈఈ బి.సింహాచలం నాయుడు తెలిపారు. ఎనభై అడుగుల రోడ్డు, శ్రీనివాసనగర్, మహారాణి పార్లర్, పుట్ట బంగారమ్మ ఆలయం , అక్కయ్యపాలెం సాయి బాబా ఆలయం ప్రాంతాల్లో సరఫరా ఉండదనారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

సీతమ్మధారలో..

సీతమ్మధార, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : కొత్త విద్యుత్ లైన్లు అమర్చడం, చెట్ల కొమ్మలు తొలగింపు పనులు నిమిత్తం సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్ లే అవుట్, బాలయ్యశాస్త్రి లే అవుట్, ఏఎస్ఆర్ నగర్, ఆర్‌కె నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను శుక్రవారం ఉదయం 9.30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు ఈపీడీసీఎల్ జోన్-1 ఈఈ బి.సింహాచలంనాయుడుప్రకటనలో తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం : కలెక్టర్

మహారాణిపేట, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. గురువారం వెలగపూడి సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడారు. పారిశుధ్య పనులు చేపట్టాలని, దోమల నివారణకు అన్ని ప్రాంతాల్లోనూ ఫాగింగ్ చేయాలని సూచించారు.

నేడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి పర్యటన

మహారాణిపేట, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి శుక్రవారం నగరంలో పర్యటించనున్నారు, ఉదయం 10 నుంచి 1 గంట వరకు ఏపీ స్టడీ సర్కిల్‌ను సందర్శిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్‌లో జరిగే పీ4 సమావేశంలో పాల్గొంటారు. రాత్రికి నగరంలోనే బస చేస్తారు. ఈ మేరకు అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు.

కూరగాయలతో నీలమ్మ ఆలయం అలంకరణ



ఆషాఢ మాసం, గురు పౌర్ణమి పురస్కరించుకుని అల్లిపురంలోని నీలమ్మ వేపచెట్టు అమ్మవారి ఆలయాన్ని గురువారం పలు కూరగాయలతో అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

- ఆంధ్రజ్యోతి, డాబా గార్డెన్స్

ప్రైవేటుకు ఫైర్ వింగ్!

... 5వ పేజీ తరువాయి

సూపర్ వైజర్లు 4, లీడ్ ఫైర్‌మెన్ 11, ఫైర్ మెన్ 44, డ్రైవర్ కమ్ పంప్ ఆపరేటర్ పోస్టులు 11 ఉంటాయని, మొత్తం 74 పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కోరింది. ముందుకు వచ్చేవారికి తామే శిక్షణ ఇస్తామని, అక్కడ పనిచేయాల్సి ఉంటుందని, గతంలో సీనియారిటీ అంతా అలాగే కొనసాగుతుందని హామీ ఇచ్చింది. అయితే ఉద్యోగులు ఎవరూ ముందుకు రాలేదు. ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడంతో ఇప్పుడు అంతా ప్రైవేటు ఏజెన్సీకి ఇస్తామని టెండర్లు ఆహ్వానించింది. రెండేళ్లకు రూ.18.24 కోట్లు ఇస్తామని ఆఫర్ ఇచ్చింది. ప్లాంటులో ఉన్న వాహనాలు, పరికరాలు ఉపయోగించుకొని ఆపరేట్ చేస్తే సరిపోతుందని పేర్కొంది. విశాఖపట్నం స్టీల్ ప్లాంటు వంటి పరిశ్రమల్లో అగ్నిమాపక దళాన్ని నిర్వహించే సమర్థత కలిగిన సంస్థలు ఎక్కడున్నాయనేది అందరినీ ఆలోచింపజేస్తోంది. ఫార్మాసిటీ, హెచ్‌పీసీఎల్, కోరమండల్...ఇలా ఎక్కడ ఏ ప్రమాదం జరిగినా స్టీల్ ప్లాంటు వాహనాలే వెళుతుంటాయి. అలాంటి సంస్థను సమర్థంగా నిర్వహించేవారు లభిస్తారా? అనేది అనుమానం కలిగిస్తోంది.

ఇది దుర్మార్గం..వెనక్కి తీసుకోవాలి

- అయోధ్యరామ్, సీఐటీయూ నాయకులు

యాజమాన్యం ప్లాంటుకు అవసరమైన ముడిపదార్థాలు ఎలా తేవాలి? ఉత్పత్తి ఎలా పెంచాలి? మార్కెటింగ్ ఏ విధంగా బలోపేతం చేయాలనే అంశాలపై దృష్టి పెట్టకుండా ఉద్యోగుల సంఖ్య తగ్గించడంపైనా, ఒక్కొక్క విభాగాన్ని ప్రైవేటీకరణ చేయడంపైనా కసరత్తు చేస్తోంది. ఇది దుర్మార్గమైన చర్య. దీనికోసం విడుదల చేసిన ఆసక్తి వ్యక్తీకరణ ప్రకటన వెంటనే వెనక్కి తీసుకోవాలి.



సీతంపేట గురుదత్తా సాయి మందిరంలో పూజలు



నక్కవానిపాలెం ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయంలో సాయిబాబాకు పూజలు చేస్తున్న అర్చకులు





సీతమ్మధారలోని షిర్డీసాయిబాబా ఆలయంలో అన్నాభిషేకం, పాల్గొన్న భక్తులు

ఆలయాల్లో గురు పౌర్ణమి పూజలు

సీతమ్మధార, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్స్‌లో షిర్డీ సాయిబాబా, ప్రసన్న వెంకటేశ్వర స్వామి, అయ్యప్ప ఆలయంలో గురుపౌర్ణమి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బండారు ప్రసాద్ పర్యవేక్షణలో షిర్డీ సాయినాథుడికి ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు, జరిపారు. సాయంత్రం సాయిబాబాకు అన్నరాశులతో ప్రత్యేకంగా అభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం సాయిబాబాను పూలమాలలు, అభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. రాత్రి ఆలయం వద్ద పెద్ద సంఖ్యలో భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

నక్కవానిపాలెంలో..

గ్రేటర్ విశాఖ 24వ వార్డు నక్కవానిపాలెంలో గల ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయంలో గల సాయిబాబా ఆలయంలో ఆలయ అర్చకులు రామారావు శర్మ, మహేష్ శర్మ వేదమంత్రలతో సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఫలరసాలు, పంచామృతాలతో సాయినాథుడికి అభిషేకాలు జరిపి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఈవో బండారు ప్రసాద్ పర్యవేక్షణలో భక్తులకు ప్రసాదం అందచేశారు.

గురుదత్తా సాయి మందిరంలో...

సీతంపేట : సీతంపేట మధురానగర్‌లో గల గురుదత్తా సాయిమందిరంలో గురుపౌర్ణమి పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాస దీక్షితులు సాయిబాబాకు ప్రత్యేక హారతులిచ్చి, పంచామృతాలతో అభిషేకాలు జరిపారు. వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ పూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు జరిపారు. సాయిబాబాకు అన్నరాశులతో అభిషేకాలు జరిపారు. ఆలయం వద్ద భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని పంపిణీ చేశారు. సీతంపేట గొల్లవీధిలో గల సాయిబాబా ఆలయంలో పౌర్ణమి పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కంచరపాలెంలో..

కంచరపాలెం : గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా కంచరపాలెం పరిసర ప్రాంతాల్లోని ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రెడ్డి కంచరపాలెం, బీఎస్‌టీఓన్ రైల్వే క్వార్టర్స్, జాతీయ రహదారి షిర్డీసాయి ఆలయం, తుమ్మడిపాలెం, ఐటీఐ జంక్షన్, 104 ఏరియా తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నాభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వయంగా ఇంటి వద్ద వండి తీసుకువచ్చిన అన్నంతో బాబాకు అభిషేకించారు. ఆయా ఆలయాల వద్ద మధ్యాహ్నం భక్తులు, పేదలకు అన్నదానాలు చేపట్టారు. సాయంకాలం ఊంజల్ సేవ, ఊరేగింపు, విశిష్ట హారతి, పవళింపు సేవ తదితర సేవలను అర్చకుల ఆధ్వర్యంలో చేపట్టారు.

ధ్యాన మందిరంలో..

అక్కయ్యపాలెం : గ్రేటర్ 42వ వార్డు రైల్వే ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీ సాయిధ్యాన మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. సాయిబాబా విగ్రహానికి భక్తులు క్షీరాభిషేకాలు నిర్వహించారు. ఉదయం 8 నుంచి సుమారు వెయ్యి లీటర్ల పాలతో భక్తులు స్వహస్తాలతో సాయిబాబాకు క్షీరాభిషేకం చేశారు. అలాగే అన్న ప్రసాద వితరణ చేశారు.

వైసీపీలో కలకలం

... 5వ పేజీ తరువాయి

నిర్వహించడంపై 'జడ్పీ చైర్‌పర్సన్‌కు షాక్' శీర్షికతో గురువారం 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనం వైసీపీలో చర్చనీయాంశంగా మారింది. కొందరు 'ఆంధ్రజ్యోతి'లో కథనం క్లిప్పింగ్‌ను అధిష్ఠానానికి పంపించారు. దీంతో విశాఖలో ఏమి జరుగుతందని జడ్పీటీసీ సభ్యులకు నేతలు ఫోన్ చేసి ఆరా తీశారు. జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర వ్యవహారశైలిపై కొందరు ఫిర్యాదులు చేశారు. జడ్పీటీసీ సభ్యులే కాదు...ఉమ్మడి జిల్లాలో చాలామంది నేతలు చైర్‌పర్సన్‌ను వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. మరో ఏడాది మూడు నెలలు మాత్రమే తమ పదవీకాలం ఉందని, అయినా జడ్పీటీసీ సభ్యులుగా ఏమి సాధించలేకపోయామని వాపోయారు. ఇదే విషయం శుక్రవారం సమావేశంలో చెప్పాలని సభ్యులు నిర్ణయించుకున్నారు. కాగా జడ్పీ చైర్‌పర్సన్ తరపున కొందరు రంగంలోకి దిగి సభ్యులకు ఫోన్ చేసి వివాదాలు ఎందుకు?..కలిసి కూర్చుని మాట్లాడుకుందామని కోరినట్టు ప్రచారం సాగుతుంది.

పండుగలా పీటీఎం

... 5వ పేజీ తరువాయి

జరిగిన పేరెంట్, టీచర్ సమావేశానికి హాజరయ్యారు. పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు గోపాలపట్నంలోని రెండు ఉన్నత పాఠశాలలకు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆనందపురం ఉన్నత పాఠశాలకు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అక్కిరెడ్డిపాలెం ఉన్నత పాఠశాలకు, ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు సీతమ్మధార, మాధవధార ఉన్నత పాఠశాలలకు వెళ్లి కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. మహారాణిపేట, డాబాగార్డెన్స్, ప్రకాశరావుపేట ఉన్నత పాఠశాలల్లో జరిగిన సమావేశాలకు విశాఖ దక్షిణ ఎమ్మెల్యే సీహెచ్ వంశీకృష్ణశ్రీనివాస్, పెందుర్తిలో పలు పాఠశాలలకు మేయర్ పీలా శ్రీనివాసరావు, చినవాల్తేర్‌లోని కేడీపీఎం ఉన్నత పాఠశాలకు వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్, వాడపాలెం, ఎండాడ, పీఎం పాలెం, కొమ్మాది, చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలకు విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకులు బి.విజయభాస్కర్ హాజరయ్యారు. జిల్లాలో పేరెంట్, టీచర్ సమావేశాలు ప్రశాంతంగా, పండుగ వాతావరణంలో జరిగాయని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ తెలిపారు.

సింహాచలం జనసంద్రం

... 5వ పేజీ తరువాయి

అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం, బిర్లా జంక్షన్, ఎన్‌ఏడీ మీదుగా గోపాలపట్నం నుంచి పెట్రోల్ బంక్‌కు చేరుకొని శ్రీనివాస నగర్, ప్రహ్లాదపురం మీదుగా సింహాచలం చేరుకున్నారు. ఇటు నుంచి వెళ్లేవారు, అటు నుంచి వచ్చేవారితో గోశాల జంక్షన్ గురువారం ఉదయం కిక్కిరిసిపోయింది. అధికారులు భక్తుల సంఖ్యకు తగినట్టు వసతి ఏర్పాట్లు అంటే తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి శిబిరాలు ఏర్పాటుచేశారు గానీ వచ్చిన వారిని ఏ మార్గాల ద్వారా బయటకు పంపించాలో ప్రణాళిక రూపొందించుకోలేదు. భక్తుల నడకకు ఇబ్బంది లేకుండా వాహనాల ట్రాఫిక్‌ను మళ్లించారు గానీ లక్షలాదిగా వచ్చిన భక్తులను ఎటు నుంచి అనుమతించి, ఎటు వైపు పంపాలనే దానిపై యోచన చేయలేదు. భక్తులు గిరి ప్రదక్షిణ చేసిన తరువాత బస్సుల్లో తిరిగి వెళ్లాల్సి ఉంది. గోశాల వద్ద బస్సులను పెట్టారు. అక్కడికి చేరుకోవడానికి వీలు కాలేదు. ట్రాఫిక్ జామ్ అయిపోయింది. బస్సులు కదలలేదు. ఉన్నవి బయటకు వెళ్లలేదు. బయట ఉన్నవి లోపలకు రాలేదు. ఇలా గురువారం ఉదయం కొన్ని గంటలు నడిచింది. కొందరు గోశాల జంక్షన్ నుంచి వేపగుంట వైపు రావడంతో వేపగుంట మార్గం కూడా ఉదయం 7 నుంచి 9 గంటల వరకు జామ్ అయింది. ఈ రకమైన సమస్యలు వస్తాయని అసలు పోలీసులు ఊహించలేదు. అదేవిధంగా బుధవారం రాత్రి భక్తులు హనుమంతవాక మలుపులో రోడ్డును ఇటు నుంచి అటు దాటడం వల్ల ట్రాఫిక్ మద్దిలపాలెం వరకు నిలిచిపోయింది. పోలీసులు అంతా సింహాచలం వైపే ఉండడంతో ఇక్కడ సమస్యను పరిష్కరించేవారు కరవయ్యారు. కొత్తగా వేపగుంట జంక్షన్, గోశాల, తొలిపావంచాల వద్ద కూడా ట్రాఫిక్ ప్లాన్ చేసుకోవలసి ఉందని అధికారులకు అనుభవంలోకి వచ్చింది.

భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రదక్షిణ

వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయం చుట్టూ పలువురు భక్తిశ్రద్ధలతో ప్రదక్షిణలు చేశారు. ఆషాఢమాస శుక్లపక్ష పౌర్ణమి నాడు స్వామివారి ఆలయం చుట్టూ 32 ప్రదక్షిణలు చేస్తే...గిరి ప్రదక్షిణ చేసినంత ఫలితం దక్కుతుందని భక్తుల నమ్మకం.

తెల్లవారుజామున ప్రారంభమైన ఆలయ ప్రదక్షిణలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగాయి. సిబ్బంది అంచనా ప్రకారం సుమారు ఐదు వేలకు పైగా భక్తులు ఆలయ ప్రదక్షిణల్లో పాల్గొన్నారు. గిరిప్రదక్షిణ ఉత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాన రాజగోపురం వద్ద థర్మోకోల్ షీట్‌పై పలురకాల పుష్పాలతో తీర్చిదిద్దిన అయోధ్య బాలరాముడి నమూనా భక్తులను ఆకర్షించింది. బాలరాముడి నమూనా వద్ద పలువురు భక్తులు సెల్ఫీలు తీసుకున్నారు. అలాగే భక్తుల రద్దీని ముందుగానే ఊహించిన దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాథరావు ఆదేశాల మేరకు అంతరాలయ దర్శనాలు పూర్తిగా నిలిపివేశారు. ప్రతి ఒక్కరూ అప్పన్నను ప్రధానద్వారం నీలాద్రిగుమ్మం వద్ద నుంచే దర్శించుకున్నారు.

అక్రమాలకు 'ప్లానింగ్'!

... 5వ పేజీ తరువాయి

నిర్మాణానికి ఒకరు దరఖాస్తు చేసుకోగా, ఆ స్థలంలో కొంతప్రభుత్వ స్థలం ఉన్నప్పటికీ ఆ విషయాన్ని దాచిపెట్టి, ప్రైవేటు స్థలంగా నిర్ధారిస్తూ అప్పటి టౌన్ సర్వేయర్ కుమారస్వామి సర్టిఫికెట్ జారీచేశారు. ఆ తర్వాత విషయం బయట పడడంతో ఆయన్ను సస్పెండ్ చేశారు. కొన్నాళ్ల కిందట శివాజీపాలెంలోని ఒక అపార్టుమెంట్ నిర్మాణంలో గెడ్డ బఫర్‌జోన్‌ను ఆక్రమించినప్పటికీ ఆ అపార్టుమెంట్‌కు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ జారీచేయడానికి సర్వేయర్ రిపోర్టు అవసరమని టౌన్‌ప్లానింగ్ అధికారులు రిమార్కు రాశారు. అప్పటి టౌన్ సర్వేయర్ అపార్టుమెంట్ నిర్మాణం ప్రైవేటు స్థలంలోనే జరిగిందని, ఎలాంటి ఉల్లంఘనలు జరగలేదని పేర్కొంటూ సర్టిఫికెట్ ఇవ్వడంతో అధికారులు ఓసీ జారీచేసేశారు. తాజాగా రాజేంద్రనగర్ పార్కు విషయంలో కూడా దశాబ్దాలుగా వివాదం కొనసాగుతున్నప్పటికీ కొంతభూమి ప్రైవేటు వ్యక్తులకు చెందినదంటూ సర్వేయర్ సర్టిఫికెట్ జారీచేసేశారు. ఆ సర్టిఫికెట్ ఆధారంగా తన స్థలానికి వీఎల్‌టీ (ఖాళీ స్థలం పన్ను) విధించాలని సదరు ప్రైవేటు వ్యక్తి జీవీఎంసీ రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేశారు. జోనల్ కమిషనర్ స్థాయి వరకు వీఎల్‌టీ విధించేందుకు వీలుగా సిఫారసు చేసినా, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) మాత్రం ఆ స్థలంపై దశాబ్దాలుగా వివాదం ఉందని, అందులో ప్రభుత్వ భూమి లేదని నివేదిక తీసుకురావాలంటూ వీఎల్‌టీ దరఖాస్తును తిరస్కరించారు. దాంతో ప్రైవేటు వ్యక్తి వీఎల్‌టీ విధించేలా ఆదేశాలివ్వాలంటూ సర్వేయర్ సర్టిఫికెట్ ఆధారంగా కోర్టుకు వెళ్లారు. అదే సర్వేయర్ సర్టిఫికెట్ ఇవ్వకుండా ఉన్నట్టయితే ఆ స్థలంపై వివాదమే లేకుండా జీవీఎంసీ ఆధీనంలో ఉండేది.

టీడీఆర్‌ల జారీకి అధికారులు ఉత్సాహం

ఎవరైనా టీడీఆర్ కోసం దరఖాస్తు చేసుకుంటేచాలు దాని పూర్వాపరాలు, వాస్తవాలను పూర్తిస్థాయిలో పరిశీలించకుండానే కొందరు టౌన్‌ప్లానింగ్ అధికారులు టీడీఆర్‌లు జారీచేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రేవళ్లపాలెంలో దశాబ్దాల కిందట నిర్మించిన రోడ్డులో తమ కుటుంబ సభ్యులకు చెందిన స్థలం పోయిందని పేర్కొంటూ ఆమధ్య ఒకరు దరఖాస్తు చేసుకుంటే వెనుకాముందు చూడకుండా అధికారులంతా అనుకూలంగా రిపోర్టు పంపించగా, అప్పటి కమిషనర్ సాయికాంత్‌వర్మ రూ.208 కోట్ల విలువైన టీడీఆర్‌ను జారీచేసేశారు. దీనిపై కొందరు కార్పొరేటర్లు ఫిర్యాదు చేయడంతో ఆ టీడీఆర్‌ను అబియన్స్‌లో పెట్టారు. అలాగే సిరిపురం కూడలిలో వైసీపీ నేత నిర్మిస్తున్న బహుళ అంతస్థుల నిర్మాణానికి మేలు చేకూర్చేలా అప్పటి టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. ఆశీల్‌మెట్ట నుంచి సిరిపురం వరకు ఉన్న రోడ్డుని ఇప్పట్లో విస్తరించాల్సిన అవసరం లేకపోయినా సరే మాస్టర్ ప్లాన్‌లో ఉందంటూ రూ.500 కోట్లు విలువైన టీడీఆర్‌ను జారీచేసేశారు. ఈ వ్యవహారంలో భారీగా డబ్బులు చేతులు మారాయనే ఆరోపణలు ఉన్నాయి.

తాజాగా నాయుడుతోట జంక్షన్ నుంచి పోర్లుపాలెం వరకు ఉన్న ఆంధ్ర సిమెంట్ ఫ్యాక్టరీ రోడ్డుపై పెద్దగా వాహనాల రద్దీ లేనప్పటికీ విస్తరించాలంటూ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆగమేఘాల మీద ఆర్‌డీపీ చేసేశారు. టీడీఆర్ జారీకి ప్రయత్నాలు జరుగుతుండగా 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమవ్వడంతో ఆ ప్రక్రియను ప క్కనపెట్టారు. టౌన్ సర్వేయర్ల పనితీరుపై, వారిచ్చే సర్టిఫికెట్లపై ఎస్టేట్ విభాగం ఉన్నతాధికారులుగానీ, టౌన్‌ప్లానింగ్ అధికారులుగానీ ఎందుచేతనో దృష్టిపెట్టడం లేదని జీవీఎంసీ అధికారులే పేర్కొంటు. తప్పుడు సర్టిపికేట్లు ఇచ్చేవారిపై కఠినచర్యలు తీసుకుంటే జీవీఎంసీ ఆస్తులకు రక్షణ ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

75వ వార్డు టీడీపీ ఇన్‌చార్జిగా అప్పలరాజు

పెదగంట్యాడ జూలై 10 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 75వ వార్డు టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జిగా ఉరుకూటి అప్పలరాజును నియమించారు. ఈ మేరకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గురువారం ఆదేశాలు జారీచేశారు. పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అప్పలరాజు పేర్కొన్నారు.

యుటిలిటీస్ విభాగాధిపతికి సత్కారం

ఉక్కుటౌన్‌షిప్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ యూటిలిటీస్ నూతన విభాగాధిపతిగా నియమితులైన వి.చిట్టిబాబును స్టీల్‌క్లబ్ కార్యదర్శి పెంటకోట రామకృష్ణ, ప్రతినిధులు గురువారం సత్కరించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ క్లబ్‌లో సభ్యుల మానసిక ఉల్లాసం కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించి, క్లబ్ ప్రగతి కోసం సహకరించాలని కోరారు.

రైతుబజార్‌ను పరిశీలించిన మార్కెటింగ్ శాఖ జేడీ

ఎన్.ఎ.డిజంక్షన్, జూలై 10(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 52వ వార్డులో మర్రిపాలెం రైతుబజార్‌ను మార్కెటింగ్ శాఖ ఉపసంచాలకులు శ్రీనివాస్ కిరణ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా బజార్‌లో అన్ని స్టాళ్లను పరిశీలించారు. నాణ్యమైన కూరగాయలు అందించాలని, వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని దుకాణదారులకు సూచించారు.

ఎఫ్ఎస్ఎస్‌లో ప్లేట్ సపోర్ట్ షిప్- 3 నిర్మాణం

మల్కాపురం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): హిదుస్థాన్ షిప్‌యార్డులోని ప్లేట్ సపోర్ట్ షిప్-3 నిర్మాణం కోసం కీలు పేట్లు వేశామని షిప్‌యార్డు యాజమాన్యం గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా షిప్‌యార్డు సీఎండీ హేమంత్ ఖత్రీ మాట్లాడుతూ హెచ్ఎస్ఎల్‌కు లభించిన 43,000 టీ ఎఫ్ఎస్ఎస్ సిరీస్‌లో కొన్నింటిని ఎల్అండ్‌టీ సహకారంతో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

రద్దీగా రహదారులు

గోపాలపట్నం/వేపగుంట జూలై 10 (ఆంధ్రజ్యోతి): గిరి ప్రదక్షిణను పురస్కరించుకుని గురువారం ఉదయం గోపాలపట్నం, వేపగుంట వరకు రహదారులు భక్తులతో కిటకిటలాడాయి. ఎన్ఎస్‌టీఎల్ నుంచి గోపాలపట్నం బంక్ కూడలి వరకూ గల కొండవాలు బైపాస్ రహదారిలో వేలాదిగా తరలి వచ్చిన భక్తులతో బంక్ కూడలి నుంచి సింహాచలం వెళ్లే రహదారి కిటకిటలాడింది. అలాగే వేపగుంట ప్రదాన కూడలి భక్తులతో కిటకిటలాడింది. భక్తులందరూ దేవస్థానానికి చేరుకోవాడంతో సింహాచలం, వేపగుంట కూడళ్లు రద్దీగా ఉన్నప్పటికీ గోపాలపట్నం ప్రధాన రహదారి మాత్రం ఉదయం 9 గంటల నుంచే నిర్మానుష్యంగా కనిపించింది. గిరి ప్రదక్షిణ పూర్తి చేసుకుని తిరిగి ప్రయాణమైన భక్తులతో పలు బస్టాపులు కిటకిటలాడాయి. పొరుగు జిల్లాల నుంచి వచ్చిన భక్తులు తిరిగి ప్రయాణం కావడంతో సింహచలం రైల్వే స్టేషన్ రద్దీగా మారింది.

సినిమా గైడ్

● **తమ్ముడు** : మెలోడి, శ్రీ వెంకటేశ్వర, శ్రీరామా, కామేశ్వరి, గోకుల్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక)
● **జురాసిక్ వరల్డ్** : జగదాంబ, రమాదేవి
● **కన్నప్ప** : జగదాంబ, కిన్నెర, శ్రీకన్య, లీలామహల్, నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి). లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ),
● **కుబేర** : సంగం, ఊర్వశి (కంచరపాలెం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
● **ఎఫ్.1** : రమాదేవి, జగదాంబ,
● **మార్గన్** : శారద, శరత్, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 22, టమాటా 32, వంకాయలు (తెలుపు) 42, వంకాయలు (నలుపు) 44, బెండకాయలు 40, పచ్చిమిర్చి 70, కాకరకాయలు 36, బీరకాయలు 45, అనపకాయ 20, కాలీఫ్లవర్ 40, క్యాబేజి 22, క్యారెట్ 46, దొండకాయలు 46, బంగాళ దుంపలు 18, అరటికాయ (పె) 10, మునక్కాడలు (కిలో) 66, అల్లం (పాతది)50, బరబాటి 38, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 45, బద్దచిక్కుడు 50, దోస కాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 85, కొబ్బరికాయ (పెద్దది)30, బీన్స్ (పెన్సిల్) 100, కీరదోస 34, కాప్సికమ్ 80, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 36, చిలగడదుంపలు 36, కంద 60, దే ముడు చిక్కుడు 78, గోరు చిక్కుడు 44, కూరపెండలం 30, బ్రకోలి 45, నూల్‌కోల్ 34, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట)4 , చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	540
విజయనగరం	544
శ్రీకాకుళం	544

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	75
లైవ్ ధర	95
విత్ స్కిన్	160
స్కిన్‌లెస్	170



టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు మొక్కను అందిస్తున్న అధ్యాపకులు



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ పీలా శ్రీనివాసరావు

సందడిగా పేరెంట్, టీచర్ మీట్

» పీటీఎం 2.0 వేడుకల్లో పాల్గొన్న నేతలు
» ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలని సూచనలు
» తల్లిదండ్రులకు పాదాభివందనం చేసిన విద్యార్థులు

అక్కిరెడ్డిపాలెం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. అక్కిరెడ్డిపాలెం హైస్కూల్‌లో జరిగిన మెగా పేరెంట్, టీచర్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించడంతో పాటు, విద్యార్థులు ఉన్న ర్యాంకులు సాధించడానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రణాళికలు అమలు చేస్తుండడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పథాకలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాజువాక తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంఈవోలు విశ్వనాథ్, సునీత స్కూల్ కమిటీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి పెద్దపీట

69వ వార్డులో: రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పథకాలను వినియోగింకుని ఉన్నత విద్యాంవంతులు కావాలని 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి అన్నారు. తుంగ్లాంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పీటీఎం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

వేడుకగా పీటీఎం

గోపాలపట్నం (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పీటీఎం స్థానికంగా ఉన్న పాఠశాలల్లో గురువారం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన పీటీఎం 2.0 సమావేశంలో పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో విద్యాశాఖలో మంత్రి నారాలోకేశ్ కొత్త ఒరవడిని తీసుకు వచ్చారని అన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికతీసే కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పదో తరగతిలో అధిక మార్కులు వచ్చిన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యారుల తల్లిదంద్రుల నుంచి సలహాలు సూచనలు తీసుకున్నారు. అనంతరం తల్లిదంద్రులకు ఆటలపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఏమ్మిదుల ప్రియదర్శిని ఆధ్వర్యంలో మేగా పీటీఎం సమావేశం వేడుకల నిర్వహించారు.

'నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదివాను'

పెందుర్తి (ఆంధ్రజ్యోతి): 'నేను ఈ పాఠశాలలోనే చదివాను. జీవీఎంసీ మేయర్‌ను అయ్యాను' పీలా శ్రీనివాసరావు అన్నారు. పాత పెందుర్తి, పెందుర్తి ఎంపీపీ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన మెగా పేరెంట్, టీచర్ మీట్‌కు ఆయన హాజరైయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే నాణ్యమైన విద్య లభిస్తోందని, సర్కారు బడుల్లో చదివి ఎంతో మంది ఉన్నత స్థాయికి చేరుకున్నారని అన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు ఆయన్ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. 97వ వార్డులో చినముషిడివాడ శాంతినగర్, పాతఊరు, పులగాలిపాలెం ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన ఆత్మీయ సమావేశాల్లో వార్డు కార్పొరేటర్ సేనాపతి వసంత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యా సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని అన్నారు. రాంపురం జెడ్పీ హైస్కూల్‌లో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డి నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు బడి బాట పట్టాలని అన్నారు.

విద్యార్థుల ఉన్నతి ప్రభుత్వ లక్ష్యం

ఉక్కుటౌన్‌షిప్ (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బోధిస్తున్నామని ఇస్లాంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె.వివేకానందరావు అన్నారు. కళాశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్, టీచర్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల తల్లిదంద్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అగనంపూడి (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ అన్నారు. పాత అగనంపూడి ప్రాథమిక పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన మెగా పేరెంట్, టీచర్ సమావేశంలో విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలు, బూట్లు, యూనిఫాంలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా మెగా పేరెంట్స్ సమావేశం

పెదగంట్యాడ (ఆంధ్రజ్యోతి): మండలంలో ఉన్న ప్రాథమిక, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో గురువారం మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భం గా 75వ వార్డు నెల్లిముక్కు మోడల్ ప్రాథమిక పాఠశాలలో కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి అధ్యక్షతన గురువారం జరిగిన కార్యక్రమంలో తమ పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపుతామని, పాఠశాలల అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటామని విద్యార్థుల తల్లిదంద్రులు ప్రమాణం చేశారు. విశాఖ పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు పులి వెంకటరమణారెడ్డి, పలువరు నాయకులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. జీవీఎంసీ 65, 75, 76 వార్డుల్లో జరిగిన పేరెంట్ , టీచర్ మీట్‌లో కార్పొరేటర్లు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని, ప్రభు త్వం అమలుచేసే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.

రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యం

గాజువాక, (ఆంధ్రజ్యోతి): విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్య ఇస్తోందని 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు అన్నారు. స్థానిక హైస్కూల్‌లో గురువారం జరిగిన పేరెంట్ టీచర్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తల్లిదంద్రులు ప్రోత్సాహం ఎంతో అవసరమని అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలో సదుపాయాలు ప్రభుత్వం కల్పింస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ అవసరం

కూర్మన్నపాలెం (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు-తల్లిదంద్రులు శ్రద్ధ చూపితే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని 87 వార్డు కార్పొరేటర్ బొండా జగన్ అన్నారు. కణితి హైస్కూల్లో గురువారం జరిగిన మెగా తల్లిదంద్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని తల్లిదంద్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదంద్రులు పిల్లలను ఓ కంట కని పెడుతూ ఉండాలని అన్నారు. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తూ, తల్లికి వందనం వేస్తోందని అన్నారు. శ్రీనగర్ యాపిల్ స్కూల్లో గురువారం మెగా తల్లిదంద్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ ఎ.స్టాలిన్ మాట్లాడుతూ పిల్లను సామాజిక మాద్యమాలకు దూరంగా ఉంచాలని అన్నారు.

సందడిగా పీటీఎం

మల్కాపురం, (ఆంధ్రజ్యోతి): పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెగా పేరెంట్, టీచర్ సమామేశం గురువారం సందడి సందడిగా సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు తల్లిదంద్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సమావేశం నిర్వహించి అనంతరం భోజనాలు ఏర్పాటు చేశారు. విద్యా రంగం అభివృద్ధి ప్రభుత్వం తీసుకుంటున్న ముఖ్యమైన నిర్ణయాల గురించి ఉపాధ్యాయులు వివరించారు. సెయింట్ ఆన్స్ కళాశాలలో పీటీఎం 2.0 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సెల్ ఫోన్ వల్ల కలిగే నష్టాల గురించి తల్లిదంద్రులకు వివరించారు.

వేపగుంట (ఆంధ్రజ్యోతి): స్థానిక హైస్కూల్‌లో పీటీఎం 2.0 ఆత్మీయ సమ్మెళనం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలచేత తల్లిదంద్రులకు పాదాభివందనం చేయించారు. అనంతరం పాఠశాలలో పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన వారిని సత్కరించారు. కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు వారికి చెక్కుల రూపంలో నగదు బహుకరించారు. పాఠశాల ఉన్నతికి ఉపాధ్యాలు కృషి చేయాలని సూచించారు. 90 వార్డులో ప్రభుత్వ పాఠశాల, డీఏవీ స్కూల్‌లో నిర్వహించిన పీటీఎం కార్యక్రంలో కార్పొరేటర్ బొమ్మిడి రమణ విద్యర్థులకు పలు సూచనలు చేశారు.



విద్యార్థికి బహుమతి అందిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

అగనంపూడి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 85వ వార్డులో షిర్డీసాయి బాబా ఆలయంలో గురుపౌర్ణమి ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అనంతరం వేకువజామునే కాగడ హారతితో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. సాయంత్ర బాబాకు పల్లకి సేవను చేపట్టారు.

సాయినాథునికి ప్రత్యేక పూజలు

పెందుర్తి (ఆంధ్రజ్యోతి): సుజాతనగర్‌లోని సాయి నాథుని ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా బాబాకు పంచామృతాభిషేకం, 108 లీటర్లతో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకకంగా అలంకరించి పల్లసేవ చేశారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. 97 వ వార్డు చినముషిడివాడలో గల శ్రమశక్తినగర్‌లో ఉన్న షిర్డి సాయిబాబ ఆలయంలో గురుపౌర్ణమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్, కార్పొరేటర్ సేనాపతి దంపతులు హాజరయ్యారు. సుజాతనగర్‌లో గల హరిహర క్షేత్రంలో గురుపౌర్ణమి సందర్భంగా పార్వతిదేవిని శాకాంబరీగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించారు.

అక్కిరెడ్డిపాలెం, (ఆంధ్రజ్యోతి) : అక్కిరెడ్డిపాలెం, పరిసర ప్రాంతాల్లో గురుపౌర్ణమి సందర్భంగా సాయి నాథుని మందిరాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుంగ్లాం సాయి మందిరంలో కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నసమారాధన నిర్వమించారు.

1000 లీటర్ల పాలతో అభిషేకం

కూర్మన్నపాలెం (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 86వ వార్డు శాతవాహన నగర్‌లో షిర్డీ సాయినాథుని ఆలయంలో గురుపౌర్ణమి ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారి విగ్రహానికి 101 కలశాలతో, 1000 లీటర్ల పాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం పంచామృతాభిషేకాలు, సహస్రనామార్చన, విశిష్ట హోమాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.



సాయినాథునికి పూజలు చేస్తున్న భక్తులు

పలువార్డుల్లో...

జీవీఎంసీ 70వ వార్డు ఆటో నగర్, కుంచుమాంబ కాలనీ, 71 వార్డు శ్రీనగర్, విశ్వేశ్వరాయ నగర్, 87వార్డు వడ్లపూడి, కణితి, 86 వార్డు రాజీవ్ నగర్, కాశీపాలెం, 88 వార్డు దువ్వాడలోని పలు సాయినాథుని ఆలయాలలో గురుపౌర్ణమిని పురస్కరించుకునిక ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బాబాను బంగారం, వెండి ఆభరణాలతో అలంకరించారు.

వాడవాడలా గురుపౌర్ణమి వేడుకలు..

ఎన్.ఎ.డి.జంక్షన్, (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 52, 90వ వార్డుల భక్తులు సాయి బాబా ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాను ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 52వ వార్డులో 2000 మందిక భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. వేపగుంట పరిసర ప్రాంతాల్లోని సాయినాథుని ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈకక.రదరరజీవీఎంసీ 52వ వార్డులో మర్రిపాలెం పాస్‌పోర్టు కార్యాలయం ఎదురుగా ఉన్న బుద్ధ ధ్యానవనంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాన్ని మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ప్రారంభించారు.

గోపాలపట్నం, (ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమిని పురస్కరించుకుని స్థానిక ప్రశాంతినగర్‌లోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామునుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజ కార్యక్రమాల్లో గణబాబు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు తరలివచ్చారు.

మల్కాపురం (ఆంధ్రజ్యోతి): పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న షిర్డిసాయిబాబా ఆలయాలలో గురుపౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు ఆలయానికి పోటెత్తారు. గురుపౌర్ణమి సదర్భంగా మహిళలు భజనలు చేశారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన చేశారు.



భజనలు చేస్తున్న మహిళలు

నడి రోడ్డుపై పసికందు

» శిశువును ఎవరో విసిరేసినట్టు అనుమానం
» కేజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి

మద్దిలపాలెం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : ఏ తల్లి కన్న బిడ్డో గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి రోడ్డుపైకి విసిరిపారేశారు. తల్లిఒడిలో వెచ్చగా నిదురించాల్సిన పసికందును నడిరోడ్డుపై చెత్త పారవేసినట్టు పారేశారు. పురుడు పోసుకున్న శిశువు కనికరం లేని మనుషులు చేసిన పాపానికి లోకం చూడకుండానే కన్ను మూసింది. హృదయవిదారక ఈ సంఘటన బుధవారం అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో మద్దిలపాలెం ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక రాజరాజేశ్వరి ఆలయం దరి జరిగింది. తలనిండా గాయాలతో నడిరోడ్డుపై పడి ఉన్న మగ శిశువు బుధవారం రాత్రి గిరిప్రదక్షిణ చేస్తున్న భక్తుల కంటపడింది. వారంతా చుట్టూ చేరడంతో స్థానికులు గమనించి అక్కడకు చేరుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చేలోగా మానవత్వంతో శిశువు కింద వస్త్రం వేసి పైన పడుకోబెట్టారు. పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పసికందును పరిశీలించారు. తలపై తీవ్రగాయాలై రక్తస్రావం అవుతుండడంతో శిశువును ఎవరో విసిరి పారేశారని భావిస్తున్నారు. గాయాలై కొన ఊపిరితో ఉన్న పసికందును ముందుగా సమీపంలోని రెండు ప్రైవేటు ఆస్పత్రులకు తీసుకుని వెళ్లగా, వారు చికిత్స చేయడానికి నిరాకరించారు. మరో ఆస్పత్రికి తీసుకెళ్లగా, అక్కడి వైద్యులు ప్రాథమిక వైద్యం చేసి కేజీహెచ్‌కు పంపించారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మగ శిశువు మృతి చెందింది. మానవత్వం మరిచి లోకం తెలియని పసికందు మృతికి కారకులైన వ్యక్తులను పట్టుకోవడానికి ఎంవీపీ కాలనీ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఏసీపీ అన్నెపు నర్సింహమూర్తి నేతృత్వంలో సీఐ మురళీ. ముగ్గురు ఎస్ఐలు విచారణలో పాల్గొని సీసీ కెమెరాలు ఫుటేజీలను పరిశీలించి విచారణ చేస్తున్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

గాజువాక, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మాజీ కార్పొరేటర్ ఎండీ.రఫీ అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం 66వ వార్డులో ప్రభుత్వ సంక్షేమ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

మల్కాపురం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): పోర్టు నుంచి హెచ్‌పీసీఎల్ వైపు భారీ పరికరాన్ని తీసుకువస్తున్న ట్రాలర్ మారుతి జంక్షన్‌లో గురువారం వేకువజామున బోల్తా పడింది. ట్రాలర్‌ను మలుపు తిప్పే సమయంలో అదుపు తప్పి బోల్తా పడినట్టు తెలిసింది. రోడ్డుమీద అటుగా పోయేవారు సమాచారం అందించడంతో పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ప్రమాదలో డ్రైవర్, క్లీనర్‌కు ప్రాణహానీ తప్పింది. అనంతరం రోడ్డుకు అడ్డంగా పడిన ట్రాలర్‌ను, పరికరాన్ని తీయించారు.

సమస్యలపై సీపీఎం పాదయాత్రలు

మల్కాపురం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 59వ వార్డు నెహ్రూనగర్ జంక్షన్ నుంచి సీపీఎం ప్రజా సమస్యలు పరిష్కరించాలని గురువారం పాదయాత్రను చేపట్టింది. ఈ సందర్భంగా సీపీఎం నగర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ శ్రీహరిపురం జీవీఎంసీ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి, ప్రభుత్వమే నడపాలని అన్నారు. స్థానికంగా ఏడు వార్డులకు ఇదొక్కటే ప్రభుత్వ ఆసుపత్రని, దీనిని ప్రైవేటు సంస్థల చేతిలో పెట్టవద్దని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి నెలల తరమడి జీతాలు చెల్లించకపోవడం వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ ఏడు వార్డుల్లో 14న పాదయాత్రలు చేస్తామని తెలిపారు.

'ఈఎల్ఐ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలి'

ఎన్.ఎ.డిజంక్షన్, జూలై 10(ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్‌ను నూతన ఉద్యోగులు, కంపెనీ యాజమానులు సద్వినియోగం చేసుకోవాలని ప్రాంతీయ భవిష్య నిధి రీజియన్- 1 అధికారి అమర్‌దీప్ మిశ్రా పేర్కొన్నారు. జీవీఎంసీ 52వ వార్డు ఉడా లేవుట్‌లో పీఎఫ్ కార్యాలయంలో గురువారం సాయంత్రం విలేకర్ల సమావేశలో ఆయన స్కీమ్ గురించి వివరించారు. ఈ స్కీమ్ ఆగస్టు 1, 2025 నుంచి ప్రారంభమవుతుందని జూలై 31 2027వరకు ఉంటుందని తెలిపారు. నూతన ఉద్యోగులు, ప్రైవేటు కంపెనీ యాజమాన్యాలు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ స్కీమ్ కింద కొత్తగా చేరి ఎంప్లాయి పాన్ లింక్డ్ ఎకౌంట్ ద్వారా మొదటి నెల కేంద్రప్రభుత్వం ఇన్సెంటివ్ రూపంలో రూ. 3 నుంచి 15వేల వరకు ఎకౌంట్‌లో పడుతుందని అన్నారు.

కేసుల రాజీతో బహుళ ప్రయోజనాలు

విశాఖ లీగల్, జూలై 10(ఆంధ్రజ్యోతి): కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకుంటే బహుళ ప్రయోజనాలు పొందవచ్చునని జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు అన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయసేవ ప్రాధికార సంస్థ కార్యాలయంలోని గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పౌరశిక్షా స్మృతి పరిధిలోని సెక్షన్ 89 ప్రకారం రాజీఅయిన సివిల్ కేసులను ప్రాథమిక దశలోనే మధ్యవర్తిత్వానికి పంపిస్తామన్నారు. ఇరుపక్షాల కక్షిదారులు సానుకూల వాతావరణంలో కేసులు పరిష్కరించుకుంటే ఎన్నోలాభాలు పొందవచ్చునన్నారు. రాజీకి వచ్చిన కేసులను కక్షిదారులకు న్యాయవాదులు వివరించాలని అన్నారు. న్యాయసేవ ప్రాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసి నాయుడు మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసులు రాజీ అయితే బాధితులు చెల్లించిన కోర్టు ఫీజు తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణపొందిన న్యాయవాదులు, న్యాయమూర్తులు పాల్గొన్నారు.

పాఠశాల విలీనంపై తల్లిదండ్రుల నిరసన

ఆర్పీపేట, కంచరపాలెం జూలై 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పీటీఎం సమావేశాన్ని జీవీఎంసీ కంచరపాలెం ప్రాథమిక పాఠశాల్లో తల్లిదంద్రులు తిరస్కరించారు. తల్లిదంద్రులు సమావేశానికి హాజరుకాకుండా పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల ఈ పాఠశాలను సమీపంలో ఆర్పీపేట ప్రాథమిక పాఠశాల్లో అధికారులు విలీనం చేశారు. దీంతో ఈ పాఠశాలను విలీనం చేయవద్దని విద్యార్థులు, తల్లిదంద్రులు డిమాండ్ చేశారు. పాఠశాల విలీనాన్ని తప్పుబడుతూ తల్లిదంద్రులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. దీంతో పాఠశాలో జరగాల్సిన సమావేశం జరగకుండా పోయింది. వీరికి మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ మద్దతు తెలిపారు.

జనసిరి.. సింహగిరి

సింహగిరి ప్రదక్షిణ పూర్తి చేసిన భక్తులు, ఆలయ ప్రదక్షిణకు వచ్చిన వారితో కిటకిటలాడిన దేవస్థానం పరిసరాలు


ఆలయ ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు


క్యూ లైన్‌లో సొమ్మసిల్లి పడిపోయిన మహిళను తీసుకువెళుతున్న బంధువులు


సింహాచలేశుని దర్శనం కోసం క్యూ లైన్లలో వేచివున్న భక్తులు

సింహగిరి ప్రదక్షిణను పూర్తి చేసిన భక్తులు, గురు పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రదక్షిణకు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వేలాది మంది జనంతో సింహాద్రి అప్పన్న స్వామి ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు కిటకిటలాడాయి. సింహగిరిపై ఏ మూలన చూసినా జనసిరితో నిండిన భక్తుల సందోహమే కనిపించింది. ఆషాడ పౌర్ణమి పర్వదినాన సింహాచలేశుని ఆలయం చుట్టూ 32 ప్రదక్షిణలు చేస్తే సింహగిరి చుట్టూ 32 కిలోమీటర్ల ప్రదక్షిణ చేయడం ద్వారా లేదా ఒకసారి భూ ప్రదక్షిణ చేయడం వల్ల కలిగే పుణఫలం దక్కుతుందన్నది భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీంతో ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ఆలయ ప్రదక్షిణలు చేశారు. అనంతరం సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు.

-సింహాచలం/ఆంధ్రజ్యోతి


సింహాచలంలో భక్తజన సందోహం


సింహగిరిపై ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అయోధ్య బాలరాముడు


అలసిన భక్తులు రహదారిపైనే నిద్రించిన దృశ్యం


సింహాచలం నుంచి గోపాలపట్నంకు వచ్చే మార్గంలో ఉన్న భక్తులు


గిరి ప్రదక్షిణ ముగించుకుని గోశాల నుంచి వేపగుంటకు నడుచుకుని వస్తున్న భక్తులు


దర్శనానంతరం సింహగిరి పైనుంచి కిందకు వచ్చేందుకు బస్సుల వద్ద భక్తుల రద్దీ


తొలిపావంచా వద్ద కొబ్బరి చిప్పలను లారీల్లోకి లోడింగ్ చేస్తున్న ఎక్స్‌కవేటర్లు

హిందీ కేంద్ర సలహా సమితి సభ్యుడిగా యార్లగడ్డ



విశాఖపట్నం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): హిందీ కేంద్ర సలహా సమితి సభ్యుడిగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ విద్యావేత్త, రచయిత డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌ను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సమితికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ఛైర్మన్‌గా, సహాయ మంత్రి వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

అప్పన్నకు తుదివిడత చందన సమర్పణ


చందన కిరీటంతో ఉత్సవమూర్తులు

సింహాచలం,జూలై 10 (ఆంధ్రజ్యోతి): ఆషాడ పౌర్ణమిని పురస్క రించుకుని లక్ష్మీ నృసింహస్వామికి తుదివిడత చందనాన్ని గురువారం సంప్రదాయబద్ధంగా సమర్పించారు. ఏడాది పొడవునా స్వామికి పైపూతగా ఉండే చందనాన్ని నాలుగు విడతలుగా అంటే.. వైశాఖ శుక్లపక్ష తదియ, వైశాఖ పూర్ణిమ, జేష్ఠ పూర్ణిమలలో కలిపి మూడుసార్లు, తుది విడతగా ఆషాఢ పౌర్ణమి పర్వదినాన మూడు మణుగుల చందనపు ముద్దను సమర్పించడం ఆచారం. ఈ క్రమంలో గురువారం పౌర్ణమిని పురస్క రించుకుని వేకువజాము 2 గంటలకు సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి పూజాది కార్యక్రమాలను నిర్వహించాక ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టీపీ రాజగోపాల్ పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యుల సమక్షంలో పద్మనిధిలో భద్రపరచిన చందనపు ముద్దను స్వామికి పైపూతగా అద్దారు. అనంతరం ఉత్సవమూర్తులకు శాస్త్రీయ విధానంలో పౌర్ణమి అభిషేకాలు జరిపి చందనాన్ని కిరీటంగా అలంకరించి పూజలు జరిపారు.

సింహాచలేశున్ని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

సింహాచలం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కలెక్టర్ డా. ఎంఎన్ హరేంధిర ప్రసాద్ సతీసమేతంగా వరాహలక్ష్మీనృసింహస్వామిని గురువారం దర్శించుకున్నారు. ఈఓ వేంద్ర త్రినాథరావు వైదికులతో కలిసి ఆయనకు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్న కలెక్టర్ గోత్రనామాలతో అర్చకులు అంతరాలయంలో పూజలు చేసి శేషవస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. గోదాదేవి దర్శనం తరువాత పండితులు వేదాశీర్వచనాలీయగా, ఈఓ శాలువతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు.


కలెక్టర్ దంపతులకు చిత్రపటాన్ని అంజేస్తున్న ఈఓ

సంప్రదాయబద్ధంగా ఢిల్లీ విజయోత్సవం

సింహాచలం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో విశిష్టాద్వైత మత వ్యవస్థాపకులు భగవద్రామానుజాచార్యుల ఢిల్లీ ఉత్సవాన్ని గురువారం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కొన్ని శతాబ్దాల క్రితం ఢిల్లీ నవాబు కొలువులో జరిగిన సంప్రదాయ చర్చలో రామానుజుల విజయానికి గుర్తుగా ఏటా ఆషాడ మాస శుక్లపక్ష పౌర్ణమి నాడు దేశంలోని పలు శ్రీవైష్ణవ ఆలయాల్లో ఢిల్లీ విజయం పేరుతో ఉత్సవం జరపడం ఆనవాయితీ. ఈమేరకు అప్పన్న ఆలయంలో మధ్యాహ్నం స్వామివారి పవళింపు సేవ తరువాత భక్తులకు దర్శనాలు నిలిపివేసి, రామానుజుల ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో ఉంచారు. పండితులు రామానుజ నూతందాది గ్రంథాన్ని పఠిస్తుండగా విద్వాంసుల నాదస్వరాలపన నడుమ బేడామండపంలో తిరువీధి ఉత్సవం జరిపారు. తరువాత ప్రధానాలయ ముఖ్య ద్వారానికి ఎదురుగా రామానుజులను ఉంచి పర్యవేట్టం చుట్టి మర్యాదలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు డా. టిపి రాజగోపాల్, ప్రధానార్చకుడు కరి సీతారామాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.


బేడా మండపంలో తిరువీధి నిర్వహిస్తున్న దృశ్యం

అర్ధరాత్రి వరకూ 3.17 లక్షల మంది భక్తులు

- ఏఐతో జీవీఎంసీ లెక్కింపు
- కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమి సందర్భంగా సింహాచలం లక్ష్మీనృసింహస్వామి కొండ చుట్టూ 3.19 లక్షల మంది భక్తులు గిరి ప్రదక్షిణ చేసినట్టు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరి ప్రదక్షిణలో ఎంతమంది భక్తులు పాల్గొన్నారనేది కచ్చితంగా లెక్కించేందుకు జీవీఎంసీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సహాయంతో లెక్కించారు. గురువారం తెల్లవారుజామున 1.30 గంటల వరకు సుమారు 3.19 లక్షలు మంది గిరి ప్రదక్షిణలో పాల్గొన్నట్టు అంచనా వేశారు. అయితే గతంలో ఎన్నడూ లేనంత సంఖ్యలో భక్తులు ఈ ఏడాది గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారని దేవస్థానం సిబ్బంది చెబుతున్నారు. ఈ ఏడాది గిరి ప్రదక్షిణలో ఐదు లక్షలకు పైగా భక్తులు పాల్గొని ఉంటారని వారు అభిప్రాయపడుతున్నారు.

ఆటో బోల్తా పడి విద్యార్థి మృతి

- మరో ముగ్గురికి స్వల్ప గాయాలు


ప్రమాదానికి గురైన ఆటో, పక్కన విద్యార్థి మృతదేహం

ఆనందపురం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శొంఠ్యాం సమీపంలోని సర్వీసు రోడ్డులో ఆటో బోల్తా పడడంతో ఒకరు మృతి చెందగా, ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. సీఐ చింతా వాసునాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. అనకాపల్లి జిల్లా వడ్డాది మాడుగులకు చెందిన నందారపు ఉమా పవన్ (19) తగరపువలసలో ఉన్న అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. శొంఠ్యాం ఎన్ఎస్ఆర్ ఐటీ కళాశాలలో చదువుతున్న స్నేహితులు హరి, ప్రవీణ్, సింహాద్రి సందీప్‌తో కలిసి బుధవారం సింహగిరి ప్రదక్షిణకు వెళ్లాడు. గురువారం ఉదయం వారంతా సత్రం జంక్షన్‌కు వచ్చి నీళ్ల కుండీలో ఉన్న స్నేహితుల రూమ్‌కు వెళ్లడానికి ఆటో ఎక్కారు. ఆటో శొంఠ్యాం వద్దకు వచ్చేసరికి డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల బోల్తా పడింది. ఉమా పవన్ ఎడమ వైపు కూర్చోవడంతో రోడ్డుపై పడిన వెంటనే తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. మృతుడు తండ్రి రాము ఫిర్యాదు మేరకు పోలీసులు ఆటోడ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

కేకే లైనులో రైళ్ల పాక్షిక రద్దు.. గమ్యాల కుదింపు

విశాఖపట్నం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): కేకే లైనులో పలు రైళ్ల పాక్షిక రద్దు, గమ్యాల కుదింపు కొనసాగుతున్నాయి. కిరండూల్ రైళ్లతో పాటు హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్, సమలేశ్వర్ ఎక్స్‌ప్రెస్, ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను పాక్షిక రద్దు చేయడంతో పాటు కోరాపుట్ వరకే నడిపించనున్నట్టు సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు.

విశాఖ-కిరండూల్ నైట్ ఎక్స్‌ప్రెస్ (18515) ఈ నెల 11 నుంచి 13 వరకు విశాఖలో బయలుదేరి కోరాపుట్ వరకు, తిరుగు ప్రయాణంలోని కిరండూల్-విశాఖ నైట్ ఎక్స్‌ప్రెస్ (18516) ఈ నెల 12 నుంచి 14 వరకు కోరాపుట్ నుంచి బయలుదేరి విశాఖ చేరుతుంది. కోరాపుట్, కిరండూల్ మధ్య రాకపోకలు రద్దు చేశారు. అలాగే విశాఖ-కిరండూల్ పాసింజర్ (58501) ఈ నెల 11 నుంచి 14 వరకు విశాఖలో బయలుదేరి కోరాపుట్ వరకు, తిరుగు ప్రయాణంలోని కిరండూల్-విశాఖ పాసింజర్ (58502) రైలు 11 నుంచి 14 వరకు కోరాపుట్‌లో బయలుదేరి విశాఖ చేరుతుంది. కోరాపుట్, కిరండూల్ మధ్య రాకపోకలు రద్దు చేశారు.

హౌరా-జగదల్‌పూర్ సమలేశ్వర్ ఎక్స్‌ప్రెస్ (18005) ఈ నెల 13 నుంచి 15 వరకు హౌరాలో బయలుదేరి కోరాపుట్ వరకు, తిరుగు ప్రయాణంలోని జగదల్‌పూర్-హౌరా సమలేశ్వర్ ఎక్స్‌ప్రెస్ (18006) ఈనెల 11 నుంచి 13 వరకు కోరాపుట్‌లో బయలుదేరి హౌరా చేరుతుంది. ఈ సర్వీసులకు కోరాపుట్, జగదల్‌పూర్ మధ్య రాకపోకలు రద్దు చేశారు.

రూర్కెలా-జగదల్‌పూర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (18107) ఈ నెల 11 నుంచి 13 వరకు రూర్కెలాలో బయలుదేరి కోరాపుట్ వరకు, తిరుగు ప్రయాణంలోని జగదల్‌పూర్-రూర్కెలా ఇంటర్ సిటీ (18108) ఈ నెల 12 నుంచి 14 వరకు కోరాపుట్‌లో బయలుదేరి రూర్కెలా చేరుతుంది. ఈ సర్వీసులకు కోరాపుట్, జగదల్‌పూర్ మధ్య రాకపోకలు రద్దు చేశారు.

ఇక భువనేశ్వర్-జగదల్‌పూర్ హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్ (18447) ఈ నెల 11 నుంచి 13 వరకు భువనేశ్వర్‌లో బయలుదేరి కోరాపుట్ వరకు, తిరుగు ప్రయాణంలోని జగదల్‌పూర్-భువనేశ్వర్ హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్ (18448) ఈనెల 12 నుంచి 14 వరకు కోరాపుట్ నుంచి బయలుదేరి భువనేశ్వర్ చేరుతుంది. ఈ సర్వీసులకు కోరాపుట్, జగదల్‌పూర్ మధ్య రాకపోకలు రద్దు చేశారు.

నేడు శ్రీకాకుళం వరకు పలాస పాసింజర్

విశాఖ, పలాస మధ్య రాకపోకలు సాగించే 67289, 67290 నంబర్లు గల పాసింజర్ రైళ్లు శుక్రవారం (11న) విశాఖ-శ్రీకాకుళం మధ్య నడుస్తాయని, శ్రీకాకుళం-పలాస మధ్య రద్దు చేశామని రైల్వే అధికారులు తెలిపారు.

నేటి నుంచి రైళ్ల వెయిటింగ్ లిస్టు అడ్వాన్స్ చార్టింగ్ విధానం

రైళ్ల వెయిటింగ్ టికెట్ల అడ్వాన్స్ చార్టింగ్ విధానాన్ని శుక్రవారం నుంచి అమలు చేయనున్నారు. మధ్యాహ్నం 2.00 గంటల ముందు బయలుదేరే రైళ్లకు ముందురోజు రాత్రి 9.00 గంటలలోపు, మధ్యాహ్నం 2.00 నుంచి మర్నాడు ఉదయం 5.00 గంటలలోపు బయలుదేరే రైళ్లకు, ఆయా రైళ్లు బయలుదేరే ఎనిమిది గంటల ముందు చార్టింగ్ చేయనున్నారు.

ఇప్పటి వరకు రైలు బయలు దేరడానికి నాలుగు గంటల ముందు రిజర్వేషన్ చార్ట్ రూపొందించడం జరిగేది. దీనివల్ల చార్టింగ్ తర్వాత నిరీక్షణ జాబితాకు పరిమితమైన ప్రయాణికులకు అనిశ్చితి పరిస్థితి ఎదురయ్యేది. ఆ అనిశ్చితిని తొలగించేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ కొత్త చార్జింట్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. దీంతో నిరీక్షణ జాబితాలో ఉన్న ప్రయాణికులకు ఎనిమిది గంటల ముందే బెర్తు ఖరారైందా లేదా అనే సమాచారం తెలుసుకునే వెసులుబాటు కలుగుతుంది. ఖరారు కానివారు ప్రత్యమ్నాయ రైలు లేదా రవాణాను ఆశ్రయించేందుకు ఎక్కువ సమయం దొరుకుతుంది.